మనోహరమైన సువాసనలను వెదజల్లు
బైకో ప్రొడక్ట్స్ వారి
12 రకముల సెంట్లు
అందమును, ఉల్లాసమును
కలిగించును
Mattupalli Sambamurthy
Arundelpet, Guntur-1

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52, సంచిక 159

కె. కోటేశ్వరరావు
మీ వేరుశెనగ నూనె తైలము
సెంట్రిఫ్యూజ్ పద్ధతిలో తయారు
నిరసనను చవిగా నుండును

302142

విజయవాడ, శుక్రవారం 10-9-1965 THE ANDHRA PATRIKA MORNING * * 6 పుటలు : 8 పైసలు

పాకిస్తాన్‌లోని అన్ని రంగాలలోను అతి భయానక పోరాటం

మొత్తం పాక్ టాంకుబలంలో సగం తుడిచివేత: ఇప్పటికి 114 ధ్వంసం

భారత పురోగమనం నిరోదానికి హతాశుడైన శత్రువు తెగింపు

జమ్మూ విభాగంలో మన సైన్యం ముందంజ: శత్రు సైనికులు పెక్కుమంది బందీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9.

ముందుకు చొచ్చుకొని వస్తున్న భారత సైన్యాన్ని అడగించలేక నిస్పృహతో కూడిన తెగింపుతో పాకిస్తాన్ తన కవచ సైన్యాలను విచ్చలవిడిగా యుద్ధరంగంలోనికి ఉరికిస్తున్నది. పాకిస్తాన్‌లోని పెక్కు రంగాలలో యిప్పుడు అతి భయంకరమైన పోరాటం జరుగుతున్నది.

భారత వైమానిక, పదాతి దళాలు ఇంతవరకు (గత ఎనిమిది రోజులలోను) పాకిస్తాన్‌కు చెందిన 114 టాంకులను ధ్వంసం చేశాయి

సియాల్‌కోట ప్రాంతంలో నిన్న జమ్మూ-పాకిస్తాన్ సరిహద్దును దాటిన భారత సైన్యం పాక్ భూభాగంలో నికరంగా పురోగమిస్తున్నది లాహోర్ రంగంలో స్థావరాలను పునరాక్రమించుకొనడానికి శత్రువు చేసిన ప్రయత్నాలను మన సైన్యాలు వమ్ముచేసి శత్రువుకు అపారనష్టం కిల్గించాయి

లాహోర్ రంగంలో భయంకర సమరం పారుతున్నది. ఈ రంగంలో వైమానికయుద్ధం కూడా ఉధృతంగానే ఉన్నది పాకిస్తాన్ మన భూభాగంపై దింపవలసిన సైనికులకై గాలింపు జరుగుతున్నది. ఇప్పటికే వారిలో అధిక సంఖ్యాకులను వధించడమో లేక పట్టివేయడమో జరిగింది.

ఫిరోజ్‌పూర్‌పై పాకిస్తాన్ జరిపిన బాంబు దాడి ఫలితంగా మన పౌరులు 11 మంది మరణించారు. మరి ఆరుగురు గాయపడ్డారు. ఫిరోజ్‌పూర్‌పై శత్రు విమానాలదాడి మంగళవారంవాడు జరిగింది.

భారత రక్షణశాఖ ప్రధాన కార్యాలయానికి అందిన తాజావార్తలనుబట్టి పాకిస్తాన్ లోని పెక్కు రంగాలలో భారత్, పాక్ సేనల మధ్య భీషణ సమరం జరుగుతోంది.

గత ఎనిమిది రోజుల పోరాటంలోను భారత సైన్యం పాకిస్తాన్‌కుగల రెండు టాంకుల డివిజన్‌లలో దాదాపు ఒకదానిని పూర్తిగా నిర్మూలించివేశాయి. మన విమానాలు, పదాతిదళాలు ఇంతవరకు 114 పాక్ టాంకులను ధ్వంసంచేసి, రెండింటిని పట్టుకున్నాయి, పాకిస్తాన్ టాంకుల డివిజన్‌లో ఒక్కొక్కదానిలో 140 టాంకులు కలవని తెలియవచ్చింది.

సియాల్‌కోట ప్రాంతంలోనిన్న జమ్మూ—పాకిస్తాన్ సరిహద్దునుదాటిన భారత సైన్యాలు పాక్ భూభాగంలోనికరంగాపురోగమిస్తున్నాయి. మన దళాలు ఈ రంగంలో పాకిస్తాన్‌కు చెందిన 28 టాంకులను విధ్వంసం చేయడమేకాకుండా, పెక్కుమంది పాక్ సైనికులను బందీచేశాయి.

లాహోర్ రంగంలో భయంకర పోరాటం జరుగుతోంది. భారతీయ సైన్యం ఆక్రమించుచున్న స్థావరాలను తిరిగి పొందడంపట్ల పాకిస్తానీయులు ప్రయత్నించారు. అయితే మన సైన్యం పాక్‌దాడులను త్రిప్పికొట్టి శత్రువుకు అపారనష్టం కలుగజేసింది.

మన సేనలు వివిధ రంగాలలో గత 24 గంటలలోను పాకిస్తాన్‌కు చెందిన 75 టాంకులను ధ్వంసం చేసివేశాయి.

ఇప్పటివరకు ధ్వంసమైన 114 పాక్ టాంకులలో పెక్కు టాంకులు అమెరికన్ పాటన్, షేర్మాన్ టాంకులే. వీటిలో 39 టాంకులు చాంబ్-జౌరియన్ రంగంలోను, పశ్చిమ పాకిస్తాన్‌లోను మన సేనల చేతిలో దెబ్బతిన్నాయి.

నేటి సాయంకాలం ఇక్కడ చేలు పడిన అధికార ప్రకటనలో ఈ క్రింది విధంగా ఉంది: "పాకిస్తాన్‌లోని పెక్కు రంగాలలో అతి భయంకరమైన పోరాటం కొనసాగుతున్నట్లు నేటి మధ్యాహ్నంవరకు ఇక్కడ అందిన వార్తలవల్ల తెలుస్తున్నది. గత 24 గంటలలోను మన సేనలు వివిధ రంగాలలో 75 శత్రు టాంకులను పాడు చేశాయి. ఇంతకుముందు చాంబ్-జౌరియన్ రంగంలోను, పశ్చిమ పాకిస్తాన్‌లోను జరిగిన పోరాటంలో 39 పాక్ టాంకులు మన సైన్యం చేతిలో ధ్వంసమైనవి.

"దీనినిబట్టి పాకిస్తాన్ సెప్టెంబరు ఒకటవ తేదీన టాంకుల మద్దతుతో చాంబ్ రంగంలో పెద్దఎత్తున దాడిచేసినప్పటి నుంచి ఈ ఎనిమిది రోజులలోను జరిగిన పోరాటంలో పాకిస్తాన్‌కు చెందిన 114 టాంకులను ధ్వంసం చేయడం జరిగింది.

"మన వైమానికదళం ఎత్తిన పాకిస్తాన్‌లో పెక్కు దాడులు జరిపి, 23 టాంకులను, పెక్కు శకటాలను, తీవ్రమైన వెడుతున్న ఒక రైలును విధ్వంసం చేశాయని నేటి ఉదయమే ప్రకటించాము. లాహోర్ రంగంలో గత 24 గంటలలోను, 17 టాంకులను మన సేనలు పాడుచేశాయి. జమ్మూ, పాకిస్తాన్, లాహోర్‌రంగంలో మరి ఏడు టాంకులను మన విమానాలు నాశనం చేశాయి.

"జమ్మూ, పాకిస్తాన్ రంగంలో జరిగిన పోరాటంలో మన పదాతి దళాలు పెక్కు పాక్ టాంకులను విధ్వంసం చేసినట్లు నేటి ఉదయం వార్తలు వచ్చాయి. అయితే ఈ రంగంలో 28 టాంకులు ధ్వంసమైనట్లు తాజా వార్తలు రుజువౌతున్నవి.

"గత ఎనిమిది రోజులలోను పాకిస్తాన్‌కు చెందిన 114 టాంకులను ధ్వంసం చేయడంగాక పోటు, పూర్తిగా నశించే స్థితిలో ఉన్న రెండు టాంకులను, వాటి సిబ్బందితో సహా జేరాబాబానాక్ ప్రాంతంలో పట్టుకున్నాము.

"విధ్వంసమైన టాంకులలో ఎక్కువ భాగం అమెరికన్ పాటన్ టాంకులు. మిగిలినవి షేర్మాన్ టాంకులు. విమానదళం ధ్వంసం చేసిన రైలులోని టాంకులుకూడా పాటన్ టాంకులేనని తెలిసింది."

గాద్రా పటణం ఆక్రమణలో అపారంగా శత్రుసేనల వధ

బార్మర్—పాకిస్తాను రంగంలో పుర్రగ మిస్తున్న మన బలాలు గాద్రా పట్టణాన్ని ఆక్రమించిన విషయం నిన్ననే ప్రకటించారు. 8 వ తేది మధ్యాహ్నమయ్యే సరికే ఈ ఎట్టణం మన బలాల కైవసమైనది. అక్కడ జరిగిన పోరాటంలో శత్రుబలాలకు అపారంగా జనష్టం కలిగింది. శత్రువులకు చెందిన ఆయుధాలు, మందుగుండు సామగ్రి విస్తృత పరిమాణంలో మన బలాలకు స్వాధీనమైనవి. శత్రువుకు చెందిన కొన్ని శకటాలనుకూడా మన బలాలు పట్టుకొన్నాయి.

పూంఛ్‌కి ఈశాన్యంగా ఉన్న మరో శత్రు సావరం పతనం

యూరి—పూంఛ్ ప్రాంతంలో విజృంభించి ముందుకు సాగుతున్న మన బలాలు ఆటికి మరో పాక్ స్థావరం పతనమైనది. కీలక ప్రాధాన్యం కల హాజీపీర్ కనుమకు తోడు మొత్తం 20 శత్రు స్థావరాలను మన బలాలు ఆక్రమించాయి.

టాంకులను తరలిస్తున్న శత్రువుల గూడ్సు ధ్వంసం

లాహోర్ రంగంలో మన విమానాలు నిన్న దాడి జరిపి టాంకులను సైనిక శకటాలను తరలిస్తున్న గూడ్సు రైలు బండిని

(మిగతా 2 వ పేజీలో)



యూరి పూంఛ్ రంగంలో శత్రుబలాలనుంచి ఇటీవల స్వాధీనపరచుకున్న బెదోరి స్థావరాగ్రంపై మనబలాలు శతఘ్నిని అమర్చుతున్న దృశ్యం. బెదోరి స్థావరం 12,500 అడుగుల ఎత్తున వున్నది.

గాద్రారోడ్‌పై తిరిగి పాక్ బాంబులు

జైపూర్, సెప్టెంబర్ 9

పాకిస్తాన్ విమానాలు నేటి మధ్యాహ్నం 12.2 గంటలకు, సాయంకాలం 5.15 గంటలకు బార్మర్ జిల్లాలోని గాద్రా రోడ్‌పై బాంబులు వేశాయని అధికార ప్రతినిధి తెలియజేశారు.

దీనివల్ల చెప్పుకోదగ్గ నష్టమేమీ సంభవించలేదని ఆయన అన్నారు.

—:o:—

ఉథాంట్ కృషిపై డిగోల్ ఆశాభావం

పారిస్, సెప్టెంబరు 9 : భారత—పాకిస్తాన్‌ల మధ్య జరుగుతున్న పోరాటంపట్ల ఫ్రెంచి అధ్యక్షుడు శ్రీ డిగోల్ నేడు తన వివారాన్ని వెలిబుచ్చారు. ఉభయ దేశాల మధ్య యుద్ధవిరమణను సాధించడంలో సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ విజయం పొందగలరని తాను ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

ప్రస్తుత సమస్యకు యుద్ధవిరమణ తాత్కాలిక పరిష్కారం కాగలదని, నిర్దిష్టమైన పరిష్కారంపై తాను తర్వాత వ్యాఖ్యానించగలనని ఆయన చెప్పారు.

గూఢచారుల నిర్మూలనకు నిరంతర అప్రమత్తత: నందా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9:

దేశంలోకి లోగడ వచ్చిచేరిన లేదా ఇటీవల ప్రవేశించిన అన్ని రకాల గూఢచారులను, దుండగులను, విద్రోహ శక్తులను నిర్మూలించేందుకు నిరంతరం అప్రమత్తతతో, తీవ్ర కృషి జరుపవలని జలవనరుల శాఖ మంత్రి శ్రీ జి ఎల్. నందా నేడు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ నందా నేటి రాత్రి యిక్కడ ప్రజలనుద్దేశించి రేడియోలో ప్రసంగిస్తూ దేశంలోని శాంతి భద్రతల యంత్రాంగాన్ని, ప్రభుత్వ శక్తియంత్రాలను పూర్తిగా వినియోగించగల మని విజ్ఞప్తిచేశారు.

రక్షణ కృషిలో ప్రజలు పాల్గొనడం గురించి శ్రీ నందా ప్రస్తావించి క్రమశిక్షణ, శాంతిభద్రతలా విధినిర్వహణ, సమాజం పట్ల నిర్వర్తించవలసిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించడం మన విశ్వాసానికి ప్రతీకగా కావాలని అన్నారు. ఆ విధంగా మనం ప్రస్తుత పోరాటంలో విజయం సాధించగలమని, భారత్‌ను శక్తివంతంగాను, భవిష్యత్తులో దురైశ్వర్యమైన శక్తిగా తయారుచేయగలమని శ్రీ నందా వక్కాణించారు.

సైనిక, వైమానిక దళాలు సాధించిన అపూర్వ విజయాలను దేశీయాంగ మంత్రి కొనియాడారు. మన సైనికులు జరిపిన వీరోచిత కార్యాలు భారత చరిత్రలో తరతరాలుగా ప్రకాశించగలవని శ్రీ నందా శ్లాఘించారు.

పౌర రక్షణ గురించి ప్రస్తావించి పౌర రక్షణ వ్యవస్థ ఏర్పాటయిందని, అభ్యర్థులను చేబుకుని శిక్షణ యివ్వడం, అగ్ని పోరాటం, తదితర విధులలో శిక్షణ యివ్వడం కొంత కాలంగా సాగుతున్నదని, లోపాలుంటే వెంటనే తొలగించాలని దేశీయాంగ మంత్రి తెల్పారు.

వదంతులకు తావివ్వవలదని శ్రీ నందా ప్రజలకు సలహా యిచ్చారు." నిరాధారమైన వదంతులను బాహాటంగా ప్రచారంచేసే వారు కొందరు వుందనవ్సు. ప్రజల నిబ్బరాన్ని, ధైర్యాన్ని సడలించజేసే వారి లక్ష్యం. వారిని నేరస్థులుగా పరిగణించి వ్యవహరించాలి. ప్రశాంతంగా క్రమశిక్షణతో మెలగడం మనం నేర్చుకోవాలి" అని శ్రీ నందా ఉద్ఘాటించారు. దేశీయాంగ మంత్రి ఇవి అన్నారు :

"సమాజంలో మామూలు జీవనానికి అలజడి కలుగజేయడంవల్ల, మన శక్తిని మళ్ళించవలసి వస్తుంది. ఇది ప్రమాదకరం. మన శక్తిని దురాక్రమణదారుని ఎదుర్కొనేందుకు పటిష్టం చేయాలి.

"ప్రస్తుత తరుణంలో మన సామరస్యాన్ని పరిరక్షించడం ప్రభుత్వానికి, ప్రజలకు పవిత్ర కర్తవ్యం. సంఘ విద్రోహ శక్తులను ఏ రూపంలోను సహించకూడదు."

వినియోగదారు దోపిడీకి గురి కాకుండా, ధరలను అదుపు చేయడంలో ప్రభుత్వంతో సహకరించేందుకు వ్యాపారస్తులు ముందుకురావాలని శ్రీ నందా ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.

"భారత జాతి అగ్ని పరీక్షలో వుంది. లౌకిక రాజ్యాంగం, సామ్యవాదం, ప్రపంచ శాంతి లక్ష్యాలుగా పెట్టుకొని పురోభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో ప్రజాస్వామ్య విలువల కిది పరీక్షా సమయం." అని శ్రీ నందా పేర్కొన్నారు.

మన జాతి సుస్థిరంగా నిలబడి ఈ బెదరింపును ఎదుర్కొనగలదని ఆయన అన్నారు.

నిద్రిస్తున్న ప్రజలపై రాకెట్ల ప్రయోగం

ఫిరోజ్‌పూర్‌లో పాక్ విమానాలఘాతుకం

న్యూఢిల్లీ, సెప్టెంబర్, 9 :

ఫిరోజ్‌పూర్‌పై మంగళవారం నాడు పాకిస్తాన్ విమానాలు జరిపిన దాడి వివరాలు తెలుస్తున్నవి. పాక్ విమానాలు అర్ధరాత్రి ఆపట్టణంలో గాఢనిద్రలోఉన్న అమాయక ప్రజలపై నాలుగు రాకెట్లను ప్రయోగించాయి. 11 మంది పౌరులు దుర్మరణం పాలైనారు. ఆరుగురు గాయపడినారు. 8 వ తేదీన జరిగిన మరో దాడిలో పాక్ విమానాలు రెడ్‌క్రాస్ చిహ్నాన్ని ప్రముఖంగా ప్రదర్శిస్తున్న నాలుగు అంబులెన్స్ శకటాంపై బాంబులు వేశాయి.

జోధ్‌పూర్ పటాన్ కోటలపై రెండుసార్లు శత్రువిమానదాడులు

నిన్నరాత్రి జోధ్‌పూర్‌పైన, పఠాన్ కోటపైన శత్రువిమానాలు దాడులు జరిపాయి. జోధ్‌పూర్‌లో పౌరనివాసాలపై శత్రువుల బాంబులు పడినాయి, సైనిక ప్రాధాన్యంకలవాటి కేవిధమైన నష్టం కలగలేదు. పఠాన్ కోటపై శత్రుదాడిఫలితంగా కలిగిన నష్టం బహుస్వల్పం.

గాద్రా స్టేషన్‌పై పాక్ బాంబులవర్షం

జైపూర్, సెప్టెంబర్ 9 : బార్మర్ ప్రాంతంలోని గాద్రారోడ్ స్టేషన్‌పై పాకిస్తాన్ విమానాలు నేడు ఉదయం బాంబులవర్షం కురిపించాయని, అధికార ప్రకటన పేర్కొంటున్నది. నష్టం కలిగినట్లు తెలిపే సమాచారమేదీ ఇంతవరకు అందలేదు.

ఆ పిమ్మట ఆ విమానాలు రాస్‌పార్, గగారియా గ్రామాల సరిసరాలలో మూడు బాంబులు వేశాయి. వివరాలు ఇంకా తెలియలేదు.

రాష్ట్రంలో పౌర రక్షణ చర్యలు

నేడే మంత్రివర్గం చర్చ

హైదరాబాద్, సెప్టెంబరు 9 : ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం రేపు ఉదయం ఇక్కడ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన సమావేశమవుతున్నది.

స్వర్గీయ దుగ్గిరాల గోపాలకృష్ణయ్య విగ్రహావిష్కరణ సభలో పాల్గొనడానికి రేపు విశాఖ వెళ్ళవలసిన ముఖ్యమంత్రి ఆ కార్యక్రమాన్ని రద్దు చేసుకున్నారు. "ఆంధ్రరత్న" విగ్రహాన్ని ఆవిష్కరించవలసి ఉన్న కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజు కూడా తన పర్యటనను రద్దు చేసుకున్నారు.

కాశ్మీర్‌లో పాకిస్తాన్ దురాక్రమణ దృష్ట్యా రాష్ట్రంలో తీసుకోవలసిన పౌరరక్షణ చర్యలను గురించి రాష్ట్ర మంత్రివర్గం చర్చించగలదని తెలియవచ్చింది

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్క్, సెప్టెంబర్, 9 :	
పారంభం ధర	29.70
నిన్నటి ముగింపుధర	29.70

ఆయూబ్‌తో ఉథాంట్ చర్చలు ప్రారంభం

రావల్పిండి, సెప్టెంబర్ 9

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నేడిక్కడ పాకిస్తాన్ అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్‌తో భారత్-పాక్ పోరాటంపై చర్చలను ప్రారంభించారు.

శ్రీ ఆయూబ్‌ఖాన్ నివాసభవనంలో ఈ చర్చలు జరుగుతున్నాయి.

రావల్పిండి నగరానికి నాలుగుమైళ్ల దూరములో ఉన్న అధ్యక్షుని భవనానికి ఉథాంట్ తానే శ్రీ ఆయూబ్‌ఖాన్ ఆయనకు స్వాగతమిచ్చి వెంటనే విందుకుతోడ్కొనివెళ్లారు.

ఉథాంట్—ఆయూబ్ చర్చలలో పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ జడ్.ఎ. భుట్టో, ఉథాంట్ ప్రధాన సలహాదారుడు శ్రీ బ్రియాన్‌ఉర్క్వార్ట్‌లుకూడా పాల్గొంటున్నారు.

పాక్ విదేశాంగమంత్రి అంతకుముందు సమితి ప్రధాన కార్యదర్శిని, పాక్ అధ్యక్షుని అతిథి గృహంలో కలుసుకున్నారు.

వీలయినంత సమయంలోకాశ్మీరుసైన్యం, భారత్-పాకిస్తాన్ పోరాటంపైన చర్చలు ప్రారంభమైనవా అని విలేకరులు అధ్యక్షుని ప్రతినిధిని ప్రశ్నించగా వారు వాతావరణాన్ని గురించి హర్షాన్వితులుకుంటున్నారని ఆయన సమాధానమిచ్చారు.

రిజర్విస్టులకు రక్షణ శాఖ పిలుపు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9—భారత సైన్యానికి సంబంధించి రిజర్వులో ఉన్న జూనియర్ కమిషన్డ్ అధికారులను, తదితర సిబ్బందిని వారి వారి పనులలోకి పిలిపించటం జరిగింది.

రిజర్విస్టు లందరూ వెంటనే తమ తమ చోటలో చేరవలసి వుంటుంది.

ఈ ప్రకటనను అధికార రీత్యా పంపిన నర్తమానంగా భావించి, వెంటనే తరలుగుణంగా వ్యవహరించాలని కూడా రిజర్విస్టులకు రక్షణ శాఖ తెలియజేసింది.

బెరూబారీలో ఇదరు గూఢచారుల అరెస్టు

జల్పాయ్‌గురి, సెప్టెంబరు 9 : బెరూబారీ సరిహద్దు సమీపంలో గూఢచారి చర్యలు జరుపుతున్నట్లయితే ఇద్దరు వ్యక్తులను పోలీసులు నేటి ఉదయం అరెస్టుచేశారు.

ఆ వ్యక్తులు సరిహద్దు ప్రాంతంలో అనుమానాస్పదపరిస్థితులలోతిరుగాడుతున్నారు. వీర్పాటు చేస్తున్నది.

ఫతేసింగ్ దీక్షవాయిదా

అమృత్‌సర్, సెప్టెంబర్ 9: పంజాబీసుబాను సాధించడంకోసం తాను జరపదలచుకొన్న ఆమరణ నిరాహారదీక్షను వాయిదా వేసుకొనడానికి అకాలీనాయకుడు సంత్ ఫతేసింగ్ నేడు నిర్ణయించారు

శ్రీ ఫతేసింగ్ తన కోర్కెను సాధించడం కోసం అమరణ నిరాహారదీక్షను జరిపి ఆత్మాహుతి చేసుకొనడానికి మొదటనిశ్చయించుకున్నారు.

అయితే భారత్, పాకిస్తాన్‌ల మధ్య ప్రస్తుత విద్రోహ చర్యలు ముగిసేవరకు దీక్షను తాత్కాలికంగా వాయిదా వేసుకొనవలసినదిగా అకాలీదళం కార్యవర్గం నేడు ఆయనను కోరింది.

దానిపై శ్రీ ఫతేసింగ్ తన దీక్షను వాయిదా వేయడానికి నిర్ణయించారు.

—:o:—

జైపూర్, సెప్టెంబర్ 9— రాజస్థాన్ ప్రభుత్వం ఆంతరంగిక భద్రతకోసం శేఖావాటి బెటాలియన్ల సాయుధ పోలీసు దళాలను ఏర్పాటు చేస్తున్నది.

పెకింగ్ ధోరణిపై అమెరికా ఆందోళన

వాషింగ్టన్, సెప్టెంబరు 9 :

భారతదేశానికి కమ్యూనిస్టు చైనా బెదరింపులు అత్యంత ఆందోళనకరమైనవని అమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్ వ్యాఖ్యానించారు.

"దక్షిణ ప్రాంతంలోని తన పొరుగు దేశాలపై ఒత్తిడికి చైనా పూనుకొనుచున్నదనేదే ఈ బెదరింపుల లక్ష్యమైతే అవి తీవ్రంగా ఆందోళన చెందవలసిన విషయాలని" డీన్‌రస్క్ అన్నారు.

విన్న ఇక్కడ పత్రికా ప్రతినిధుల ప్రశ్నలకు సమాధానం చెబుతూ చైనా ప్రకటనల ఆంతర్యాన్ని ఊహించడానికి ఆయన నిరాకరించారు. "భవిష్యత్తు ఎలా పరిణమిస్తుందో మనం వేచి చూడాలి" అని ఆయన అన్నారు.

ప్రస్తుతం జరుగుతున్న "విషాదకర దౌర్జన్య కాండను" విరమించ వలసిందిగా ఆయనభారత్, పాకిస్తాన్‌లకు విజ్ఞప్తిచేశారు.

ఈ పోరాటం విరమించ చేయడానికి సమితి జరుపుతున్న కృషికి రష్యా పూర్తి మద్దతు వివ్వగలదనే ఆశాభావాన్ని ఆయన ప్రకటించారు.

పాకిస్తాన్‌కు చైనా పూర్తి మద్దతు

పెకింగ్, సెప్టెంబర్ 9 : పాకిస్తాన్‌తో జరుగుతున్న పోరాటంలో భారతదేశాన్ని "దురాక్రమణదారునిగా" చైనా ప్రధాని చౌఎన్‌లై నేడు చిత్రీకరించారు.

కొరియా రాయబార కార్యాలయంలో జరిగిన సభలో చౌఎన్‌లై ప్రసంగిస్తూ ప్రస్తుతం దురాక్రమణ ఫలితంగా సంభవించేపరిణామాలకు భారతదేశం పూర్తిబాధ్యత వహించవలసిఉంటుందని హెచ్చరించారు.

'దురాక్రమణదారు'పై పోరాటం జరుగుతున్న పాకిస్తాన్‌కు చైనా మద్దతు పూర్తిగా కలదని ఆయన పునరుద్ఘాటించారు. కాశ్మీర్ ప్రజల స్వయం నిర్ణయాధికార హక్కును ఆయన సమర్థించారు.

ప్రేక్షకులకు విజ్ఞప్తి

దేశములోని ప్రస్తుత అత్యవసర పరిస్థితులదృష్ట్యా, భారత దేశంలోని అన్ని కేంద్రములతోపాటు ఆంధ్రదేశములో
విజయవాడ - శ్రీ విజయా టాకీస్
గుంటూరు - నాజ్ లిటిల్ బిగ్ థియేటర్‌లలో
ఈ నెల 10వ తేది విడుదల కావలసిన వి. ఆర్. ఫిలింస్ 'పక్త్' విడుదల నిలిపివేయబడినది.
విడుదల తేది త్వరలో తెలియజేయబడును.
ప్రేక్షకులు సహకరించ గోరుచున్నాము.
శ్రీ దుర్గా ఫిలిం డిస్ట్రిబ్యూటర్

కావలసినన్ని
ఫస్టుక్లాసు ఇంగ్లీషు పుస్తకములు
కావలసినన్ని లభిస్తున్నాయి !
శ్రీ గిరిజా పబ్లికేషన్సు,
విజయవాడ-1.

వ్యాపారము

రబ్బర్ స్టాంపులకు ఆర్డర్లు సేకరించి సంపుటకు ఏజంట్లు కావలెను. మంచి కమిషన్ ఇవ్వబడును. మురుగన్ రబ్బర్‌స్టాంప్‌వర్క్స్, గుడియాత్తం. (ఎస్. ఏ.)

ఏజెంట్లు కావలెను

భవానీ తివాచీలు, ఫాన్సీకలర్ బెడ్‌షీట్లు, సిల్కుచీరలకు కమిషన్ పై ఏజంట్లు కావలెను. అనుకూలమైన షరతులు. వివరాలకు ఇంగ్లీషులో వ్రాయండి. Chiranjeevi Textiles. Bhavani, P.O (Via)Erode, (S.I.)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్‌వర్క్స్ శాఖ
టెండరు నోటీసు పొడిగింపబడినది
నెం. 4042 SD 2/తేది 3-9-65.

విశాఖపట్నం జిల్లా, చోడవరం తాలూకా, గొప్పూరు, గొట్టివాడ గ్రామములకు దగ్గరగా తాచపట్టు కాలువపద్ద అనకట్టలు మరియు కాల్వలు తవ్వుటకుగాను ఇదివరకు ఈ ఆఫీసు నెం. 3528/ G.L./S D2/ తేది 5-7-65 టెండర్లు తీసుకొనబడే తేది ఇప్పుడు 17-9-65వరకు పొడిగింపబడినది

టెండరు ఫారములు మరియు షెడ్యూలు 16-9-65 వరకు కార్యాలయమునందిచేయు రోజులలో ఉ. 11-00 గం.నుండి 5 గం. వరకు అమ్మబడును.

టెండరు ఫారములు గురించి దరఖాస్తు ఫారములు తేది 13-9-65 లోపున మా కార్యాలయమునకు పంపవలెను.

విశాఖపట్నం, పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగు ఇంజనీరు వారిచే వారి కార్యాలయములో తేది 17-9-65 సాయంకాలం 5 గం.లకు టెండర్లు తెరువబడును.

మిగిలిన పద్ధతులు అన్నియు మొదట ప్రకటించిన టెండరు నోటీసులోనివే. వాటిలో మార్పులేదు.

(సం) జి. సుబ్బారావు
సూపరింటెండింగ్ ఇంజనీరు
హైదరాబాదు సర్కిలు, పి. డబ్ల్యు. డి.

క్రైస్తవ యువకుడు కావలెను

క్రిస్టియన్ బిజినెస్ సెల్సుమన్‌గా పనిచేయుటకు అపాయింట్‌గా శిక్షణపొందుటకు క్రైస్తవ యువకుడు కావలెను. దరఖాస్తులను పంపగోరు వారు వివరములకు ఈ క్రింది అడ్రస్‌కు వ్రాయండి: రెవ. యస్. జాకబ్స్, బాక్సు: 330, విజయవాడ - 2, ఆంధ్రప్రదేశ్.

వ్యాపారవిషయము

అఖిలభారతప్రభుత్వరిజిస్ట్రేషన్‌కథలు,పాటలు ఫిల్మ్‌లు, ట్రేడ్‌మార్కులు,డిజైనులు,పేటెంట్లువగైరాలకాపీర్టైటుహక్కులకుచేయబడును వివరం ఉచితం.ఎల్. ఆర్.స్వామి, గవర్నమెంటు రిజిస్టర్డ్‌ట్రేడ్‌మార్క్ ఏజెంటు, తేనాంపేట, మద్రాసు-18 సంప్రతించండి.ఫోన్72509

EDUCATIONAL

"Account test for: Executive officers: subordinate officers parts: I, II, P. W. D. Deputy inspectors & Headmasters tests; Zilla parishad Employees Account Test. Postal tuition Offered Prospectus Free. Apply Account test Institute. Madras8

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ఎగిక్యూటివ్ ఇంజనీర్
కార్యాలయం
టి. బి. పి. సివిల్ డివిజన్ తుంగభద్రా డాం
వేలం అమ్మకం నోటీసు

ఉపయోగములో లేని, షీరింగ్, బెండింగ్, డ్రెడింగ్, డ్రిల్లింగ్‌వంటి యంత్రపరికరములున్నూ, లారీ పార్టులున్నూ, క్రేన్ పార్టులున్నూ, పంపులు వగైరాలు, సుమారు మూడు లక్షల రూపాయల విలువగలవి, 13-10-65 తేదీన ఉదయం 8-30 గంటలనుండి, మెకానికల్ సబ్‌డివిజన్ యార్డులందు, బహిరంగి వేలములో విక్రయింపబడును. పాటలోపాల్గొనదలచినవారు వేలము షరతులు, నిబంధనలను, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సివిల్ డివిజన్, టి. బి. డామ్‌వారి ఆఫీసునుండి పొందవచ్చును. సామగ్రి తనిఖీచేసికొనదలచినవారు, ముందుగా అనుమతి పొంది మెకానికల్ సబ్‌డివిజన్ నందు 13-9-65తేదీనుండి చూడవచ్చును.

ఎం. మారియన్న,
సివిల్ డివిజన్ } ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్.

గుంటూరు మునిసిపాలిటీ
టి. నెం. 12/65-66 తేది 6-9-65 టెండరు నోటీసు

ఈ క్రింది పనులకు సీలువేసిన టెండర్లు శ్రీకుటరీవారిచే తేది 1-10-65 శుక్రవారం 3 గంటలవరకు స్వీకరించబడి అదేరోజు సాయంత్రం 4 గంటలకు తెరువబడును.

టెండరు షెడ్యూళ్లు, ప్రతివారికి ఎదురుగా తెలిపిన సొమ్ము చెల్లించి, తేది 30-9-65 సాయంత్రం 4 గంటలవరకు ఆఫీసు పనిచేయు సమయములో మునిసిపల్ ఇంజనీరుగారినుండి పొందవచ్చును.

క్ర.నెం.	పనిపేరు	ఎస్టిమేటు మొత్తం	టెండరు డిపాజిట్	టెండరు షెడ్యూలు ఖరీదు	పనిపూర్తి చేయవలసిన కాలము
1.	చంద్రమౌళినగర్ & కృష్ణానగర్ (2 వ వార్డు) లో రోడ్ల కోళ్లకు సున్నపురాయి వేర్చుట.	రు. 10 000	రు. 500	రు. 8.16	4 నెలలు
2.	23వ వార్డులోగల కాబడిగూడెం లోగల రోడ్లు రిపేరు చేయుట	10,000	500	8.16	6 నెలలు

శ్రీకుటరీ ఇన్-చార్జి.

ఆంధ్రప్రదేశ్ హెచ్. ఆర్. & సి. ఇ. (పరిపాలన) శాఖ
కమీషనరువారి కార్యాలయము, హైదరాబాద్-29
నోటీసు దరఖాస్తు నెం. M.A 47/65/C3 తేది 4-9-65

మద్రాసు హిందూ దేవాదాయ ధర్మాదాయ సంస్థల 1951 చట్టము సెక్షను 19లోని 29(1) నిబంధన ప్రకారము నోటీసు.

కృష్ణాజిల్లా, బందరు తాలూకా మరియు టవున్, రాబర్ట్‌సన్‌పేటలో శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయమునకుచెంది, ఈ క్రింది షెడ్యూలులో వివరముగ తెలుపబడిన (i) 65'x50' (ii) 65'x42' మరియు (iii) 65'x30' పరిమాణములగల ప్లాటులను కృష్ణాజిల్లా, బందరు తాలూకా మరియు టవున్, రాబర్ట్‌సన్‌పేటలోని రామలింగేశ్వరస్వామి ఆలయట్రస్టీవారు చట్టములోని సెక్షను 29(1) లోని నిబంధనల ప్రకారము శ్రీ సి.హెచ్. చంద్రశేఖరరావు, మేనేజింగ్ పార్టనర్, భారత్ బరన్ ఇండస్ట్రీస్, రాబర్ట్‌సన్‌పేట, మచిలీపట్నంవారికి నెలకు రు. 80— అద్దె ప్రకారము 25 సంవత్సరములకు లీజునకు యిచ్చుటకుగాను, మరియు లీజు నిబంధనల ననుసరించి ఆ ప్రదేశమును లీజుదారుడే తనస్వంతఖర్చుపై చదునుచేసుకొనుటకును, మరియు లీజుకాలము పూర్తి అయిన వెంటనే పదరుభూమిని ఎటువంటి షరతులు లేకుండ తిరిగి దేవాలయమునకు అప్పగించుటకువంటి షరతులపై లీజునకు యిచ్చుటకుగాను దరఖాస్తు దాఖలు చేసియున్నారుగాన యీ విషయములో ఆసక్తిగల వ్యక్తులు తమ అర్జీలను లేక సలహాలను వ్రాతపూర్వకముగా ఈ కార్యాలయమునకు 6-10-1965 లేదిలోగా చేరునట్లు పంపగోరుచున్నారు.

పై విషయముగా కమీషనరువారిచే హియరింగ్‌నగర్, హైదరాబాద్ లోని వారి కార్యాలయమున మధ్యాహ్నం 2-00 గంటలకు విచారణ జరుపబడును.

షెడ్యూలు

(ఎ) చేయదలచిన వ్యవహారముయొక్క తరహా: దేవాలయమునకు చెందిన మూడు స్థానాలను చట్టములోని 29 (1) నిబంధనలక్రింద శ్రీ సి.హెచ్. చంద్రశేఖరరావు, మేనేజింగ్ పార్టనర్, భారత్ బరన్ ఇండస్ట్రీస్ వారికి 25 సంవత్సరములకు లీజునకు యిచ్చుట.

(బి) పై వ్యవహారమునకు చెందిన ఆస్తులయొక్క సరియైన వివరములు, అనగా సర్వే నెంబర్లు, విస్తీర్ణము, మునిసిపారిటీ హద్దులలోగాని లేక మద్రాసు సిటీ హద్దులలో వున్న యెడల వార్డు నెంబరు, ఇంటి నెంబరు వగైరా.

వ.నెం.	గ్రామము పేరు	విస్తీర్ణము	ప్లాట్ నెం.	లీజు మొత్తము
1.	మచిలీపట్నం 11వ వార్డు.	65'x50'	I	నెలకు రు. 80/— వంతున 25 సంవత్సరములకు
2.	—డిటో—	65'x42'	II	మరియు లీజుదారుడే భూమిని
3.	—డిటో—	65 x30'	III	స్వంతఖర్చులతో చదును చేయుటకును లీజుకాలము పూర్తి అయిన వెంటనే ఎటువంటి షరతులు లేకుండా భూమిని తిరిగి దేవాలయమునకు అప్పగించు షరతులపై లీజునకు యిచ్చుట.

హైదరాబాద్. (ఎ. పి.) } (సం) జి. నారాయణచెట్టి, కమీషనర్.

ప్రధానితో ప్రతిపక్ష నాయకుల చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8—లోక్‌సభలోని ప్రతిపక్ష సభ్యులు నలుగురు నేడు ప్రధాని శ్రీ శాస్త్రిని కలిసికొని కాశ్మీర్‌లో పరిస్థితిని, సరిహద్దులలోని పరిణామాలను గురించి చర్చించారు.

శ్రీయుతులు ఎస్. ఎస్. ఎస్. ఛ్వేదీ, నాథ్ పాయ్, ఫ్రాంక్ అంథోనీ,మహారాజ కర్ణీసింగ్ ఈ చర్చలలో పాల్గొన్నారు.

భద్రతామండలి తీర్మానానికి భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ యిచ్చిన సమాధానాన్ని గురించి వీరు ప్రధానంగా చర్చించారు.

రక్షణావసరాలదృష్ట్యా రాష్ట్ర 4వ ప్రణాళిక సవరింపు

—డాక్టర్ చెన్నారెడ్డి సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబర్ 9: భారత పాకిస్తాన్ దేశాల మధ్య ప్రజ్వరిల్లిన పూర్తి యుద్ధం దృష్ట్యా, జాతీయ రక్షణాన సరాల దృష్ట్యా, ఆంధ్రప్రదేశ్ నాల్గవ పంచవర్ష ప్రణాళిక పెట్టుబడులు మొత్తం సవరించటం జరుగుతుందని, రాష్ట్ర ఆర్థిక పరిశ్రమల శాఖ మంత్రి డాక్టర్ ఎస్. చెన్నారెడ్డి మొన్న లుక్కడ సూచించారు.

వ్యవసాయ రంగానికి, రక్షణోపయోగపడ్డ పరిశ్రమలకు, సంబంధించిన బృహత్ కార్యక్రమాలకు 'అత్యధిక ప్రాముఖ్యత నివ్వ బడుతుందని ఆయన చెప్పారు.

ఈ దృష్ట్యాలో రాష్ట్ర నాల్గవ ప్రణాళికలోని వివిధ రంగాల కేటాయింపులు సమీక్ష చేయబడుతుననీ, వనరాలు త్వరలోనే రూపొందించ బడ గలవని ఆర్థిక మంత్రి అన్నారు.

నాగార్జునసాగర్‌కు కేటాయించ బడిన అదనపు ఋణం 9 కోట్ల రూపాయలను ఈ ఏడాది యివ్వటానికి కేంద్ర ఆర్థిక మంత్రి అంగీకరించారని శ్రీ చెన్నారెడ్డి చెప్పారు. ఈ విషయం త్వరలోనే లభించగల దన్నారు.

తుంగభద్రా ఇసుము ఉక్కు పరిశ్రమ నిస్తరణకు, కోటి రూపాయలు పెట్టుబడి పెట్టటానికి కూడా కేంద్ర ప్రభుత్వం అంగీకరించినదని, శ్రీ చెన్నారెడ్డి వెల్లడించారు. ఆంధ్ర, మైసూరు ప్రభుత్వాల ఆధ్వర్యాన నడుస్తున్న ఈ సంస్థ విస్తరణ జనవరి సమాకారంలో జరుగుతుందన్నారు.

సిమెంటు కంట్రోలు తొలగించివేస్తే, ధరల అదుపు విధానం సక్రమంగా అమలు కాబోయేమన్న శంక ఉన్నందున, కంట్రోలు తొలగించే, విషయమై పునః పరిశీలన జరుపవలసిందిగా కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం సూచించినదని ఆర్థిక మంత్రి చెప్పారు. కంట్రోలు ధరల కన్నా ఎక్కువ చెల్లించాలని ఎట్టి పరిస్థితులలోనూ ప్రజలపై ఒత్తిడి రాకూడదన్నారు.

—o:o—

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8—పార్టీలపట్ల నాయకుడు డాక్టర్ రామమనోహర్ లోహియా ప్రస్తుత లోక్‌సభ సమావేశాలికి నేడు మొదటి సారిగా హాజరైనప్పుడు సభలో సుదీర్ఘంగా హర్ష ధ్వనాలు చేశారు.

భారత రక్షణ నిబంధనల కింద బిహార్ ప్రభుత్వం డాక్టర్ లోహియాను అరెస్టు చేయగా ఆయనను విడుదల చేయవలసిందని సుప్రీం కోర్టు నిన్న ఉత్తర్వు చేసింది.

ఆర్థికసహాయంపై సైతం అమెరికా నిలిపివేసే సూచన

వాషింగ్టన్, సెప్టెంబర్: 9

భారత్— పాకిస్తాన్‌లకు అయిధాల సరఫరాను నిలిపి వేసినట్లు ఆయన ప్రకటించారు. భారత్, పాకిస్తాన్‌లతో సహా ఏ దేశానికి ప్రస్తుతం విరాళాలను, ఆర్థిక సహాయాన్ని, లేక ఋణాలను మంజూరు చేయడం లేదనీ, పార్లమెంటులో సమాలోచనలు జరిపే వరకు ఆ సహాయాన్ని అందచేయబోమనికూడా డీన్‌రస్క్ ప్రకటించారు.

భారత్, పాకిస్తాన్‌లకు అన్ని రకాల అమెరికన్ సహాయాన్ని రద్దు చేయవలసిందని కోరుతూ రిపబ్లికన్ పార్టీ ప్రవేశపెట్టిన సవరణను పార్లమెంటు దిగువ సభ త్రోసిపుచ్చింది. ఈ చర్య గైకొనడం వల్ల పాకిస్తాన్‌కు మద్దతునిస్తూ చైనా రంగంలో ప్రవేశించ గలదని డెమోక్రాటిక్ పక్ష సభ్యులు వాదించారు. చైనా దాడిజరిపితే భారత్‌కుసహాయం చేయడానికి అవరోధమున్న నిబంధనలు తగవని వారు వాదించారు. సవరణ వీగిపోయింది.

ముస్లిం యువకులు భారత సైన్యంలో చేరాలి

ఆంధ్రప్రదేశ్ ముస్లిం యువజన కాంగ్రెస్ తీర్మానం

విజయవాడ, సెప్టెంబరు 8: ముస్లిం యువకులంతా భారత సేనలో విరివిగా చేరాలని ఉద్బోధిస్తూ, యూ సాయంకాలం యిక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ ముస్లిం కాంగ్రెసు సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. నిష్కారణంగా పాకిస్తాన్ కాశ్మీర్‌పై దాడిచేయటాన్ని ఖండించింది. భారతదేశం తమ మాతృదేశం, అని మాతృదేశం మీద దుర్మార్గం జరుగుతూంటే చేతులు కట్టుకొని ఊరక వుండటానికి వీలులేదని శత్రువును హతమార్చేదాకా నిద్రపోరాదని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

కలెక్టర్ పి. వి. ఆర్. చౌదరి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు షరీఫ్, బి.హుస్సేన్ అహమ్మద్, హబీబ్‌ఖాన్, ముస్తాఫా ప్రసంగించారు. కార్యదర్శి శ్రీ నిస్సార్ అహమ్మద్ జాన్ వందన సమర్పణ చేశారు.

గిటార్లా వద్ద రెండు పాక్‌దాడులు భగ్నం

కలకత్తా, సెప్టెంబర్ 9:

కూచ్ బీహార్ జిల్లాలోని పరిహద్దు పట్టణమైన గిటార్లాపై పాకిస్తానీయులు జరిపిన రెండు దాడులను భారతీయ పరిహద్దు భద్రతా దళాలు నేడు తిప్పికొట్టినట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యాలయానికి ఈ వేళ సాయంకాలం అందిన వార్తలవల్ల తెలియవచ్చింది.

పాకిస్తానీయులు మొదట దాడిని నేటి తెల్లవారు రూమున, రెండవ దాడిని మధ్యాహ్నం జరిపారు. గిటార్లా పట్టణం కూచ్ బీహార్ పట్టణానికి 24 మైళ్ల దూరంలో ఉన్నది.

పాకిస్తానీ దళాలు గతరాత్రి గిటార్లాపై లఘ్నిశస్త్రాన్ని కురిపించాయి. భారతీయ భద్రతా దళాలు ఎదురుకాల్పులు జరిపి, ఒక గంటలోనే శత్రువులను మూగనోయేటట్లు చేశాయి.

పాకిస్తానీ దళాలు తూర్పు పాకిస్తాన్‌లోని రంగపూర్‌జిల్లాకు సమీపంలోగల మెక్లీగంజ్ పరిహద్దులో సమీకృతమవుతున్నట్లు కూచ్‌బీహార్‌లోని అధికార వర్గాలవారు నేడు వెల్లడించారు.

పాకిస్తానీయులు తమ దాడులన్నీ విఫలం కావడముతో తమ భూభాగంలోనికి పలాయనం చిత్తగించారు. ఉభయసేనల మధ్య జరిగిన కాల్పులవల్ల భారత్ పక్షాన ఎవరూ గాయపడలేదుగాని, మృతిచెందటం గాని జరుగలేదు.

పాకిస్తానీ కాల్పుల అనంతరం కూచ్ బీహార్ డిప్యూటీ కమిషనర్, పోలీస్ సూపరింటెండెంట్‌లు గిటార్లా చుట్టుపట్టుగల గ్రామాలలో పర్యటించి వచ్చారు.

మంత్రుల పర్యటనలు

హైదరాబాదు, సెప్టెంబరు 9: ఆర్థిక మంత్రి శ్రీ చెన్నారెడ్డి సెప్టెంబరు 10 వ తేదీన ఇక్కడనుంచి కారులో బయలుదేరి విజయవాడ వెడతారు. మరునాడు కొండపల్లిలో బొమ్మలగ్రహణానికి ప్రారంభోత్సవం చేసి రాత్రికి తిరిగివస్తారు.

మంత్రి శ్రీ అజ్జీమనరసయ్యగారు సెప్టెంబరు 15 న కర్నూలు వెడతారు. మరునాడు పెరిసోమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. 17 న కోయిలకుంట్ల పంచాయతీసమితి భవనానికి శంకుస్థాపన చేసి, కర్నూలు వస్తారు. 18 వ తేదీకి హైదరాబాదు వస్తారు.

ఆరోగ్యమంత్రి శ్రీ శివరామప్రసాద్ ఈనెల 15 న కర్నూలు వెడతారు. మరునాడు పెసుమూల ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తారు. 17 న కోయిలకుంట్ల సమితి భవన శంకుస్థాపనోత్సవంలో పాల్గొని, 18 వ తేదీకి కర్నూలు చేరుతారు.

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9: రేడియాంగ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేటిరాత్రి 8-30 గంటలకు ఆకాశవాణి ఢిల్లీకేంద్రం నుంచి ప్రసంగిస్తారు.

శ్రీ నందా ప్రసంగాన్ని ఆకాశవాణి అన్ని కేంద్రాలూ రిలేచేస్తాయి.

ప్రముఖ పత్రికా రచయిత జాతీయవాది:

శ్రీ రామకోటేశ్వరరావు

శ్రీ కోలవెన్ను రామకోటేశ్వరరావు బహుముఖ ప్రజ్ఞాశాలి. ఆయన కళాశాల విద్యాభ్యాసం ముగిసిన వెంటనే పరబ్రహ్మరావుపేటలో న్యాయవాదిగా స్థిరపడ్డారు. అక్కడే ఆయన తండ్రిగారుకూడా ప్రముఖ న్యాయవాదిగా ఉన్నారు.

శ్రీ రామకోటేశ్వరరావు ఎంతో ఘనంగా వ్యవహరించేవారు. బహుశా న్యాయవాదివృత్తిలో ఆయనంతటి అదర్శవాది ఉండగలగడంకూడా సంభవం కాకపోవచ్చు.

ఈ శతాబ్దం ఆరంభంలోదేశంలో వ్యాపించిన విప్లవాలు ఉద్యమంలో ఉత్సాహవంతులు, అదర్శవాది అయిన శ్రీ రామకోటేశ్వరరావు ప్రవేశించారు. అనాటి ఉద్యమంలో ఎన్నో త్యాగాలను చేయడం అవసరమయింది. అందుచేత శ్రీ రామకోటేశ్వరరావు సిద్ధపడి, న్యాయవాద వృత్తిలోగల ఉజ్వల భవిష్యత్తును వదలుకొని స్వాతంత్ర్యోద్యమంలోనికి ప్రవేశించారు. అదే సమయంలో శ్రీ టి. ప్రకాశంగారుకూడా మద్రాసులో న్యాయవాద వృత్తిని విడనాడి "స్వరాజ్య" అనే ఆంగ్ల దినపత్రికను ప్రారంభించారు. అవిశ్రాంతంగా పనిచేస్తూనే జాతీయ తుల్యులు ఆ పత్రికను సాధనంగా చేశారు. సర్దార్ కె.ఎం. పణిక్కర్, శ్రీ భాషా పట్టాభిరావు, శ్రీ రామకోటేశ్వరరావువంటి మహామహులు పాత్రికేయులు ఆ పత్రికకు లభించింది.

ఆ రోజులలో "స్వరాజ్య" సంపాదక వర్గంలో స్థానం అంటే పూల పాన్పుకాదు. శ్రీ రామకోటేశ్వరరావు ఆ పత్రికకు తన శాయశక్తులా సేవచేశారు. అయితే దినపత్రిక ధోరణి ఆయన స్వభావానికి తగ్గట్టుగా లేదు.

మచిలీపట్నంలోని ఆంధ్ర జాతీయ కళాశాలకు చెందిన శ్రీ కోవెల్లి హనుమంతరావు మరణానంతరం శ్రీ రామకోటేశ్వరరావు ఆ కళాశాలలో అధ్యాపకులుగా చేరారు. అక్కడ ఆయన నాలుగు సంవత్సరాలపాటు పనిచేశారు. ఆ సమయంలోనే శ్రీ పట్టాభి సీతారామయ్యగారితో ఆయనకు పరిచయం కలిగి, ఆ తర్వాత సంబంధాలలో మరింత సన్నిహితత్వానికి దారితీసింది.

"రాష్ట్రప్రభుత్వం ఆర్థిక సహాయం కోసం కళాశాల దరఖాస్తు చేయాలా లేదా అన్న సమస్య 1927లో ఉత్పన్నమైనప్పుడు శ్రీ పట్టాభి, శ్రీ రామకోటేశ్వరరావు మరి కొంతమంది కళాశాలలో సంబంధాలను త్రెంచుకున్నారు.

అప్పుడు శ్రీ రామకోటేశ్వరరావు తిరిగి ఇంటికి వెళ్లి, పృథ్వీ చేసట్టడానికి పిలైంది. స్వంతంగా "త్రివేణి" అనే పత్రిక ప్రారంభించాలని నిర్ణయించడం ద్వారా ఆయన మంచి మార్గాన్ని ఎన్నిక చేసుకున్నారు. విభిన్న రంగాలలో భారతీయ పునర్నిర్మాణానికి కృషి చేసేందుకు ఈ పత్రికను స్థాపించడానికి ఆయన నిర్ణయించారు. అది విశ్వాసంతో కూడిన పని. "నా దృష్టిని పర్వతాల ఎత్తున పరిస్తాను. అక్కడనుంచి సహాయం వచ్చి తీరుతుంది." అని ఆయన అనేవారు. జీవ రాజదాస, నవరత్న రామారావు, డి. వి. గుండప్ప, మస్తి వెంకటేశ అయ్యంగార్, వెంకటరమణి, కె. బాల సుబ్రహ్మణ్య అయ్యర్, కె. చంద్రశేఖరన్, బి. వి. సుబ్రహ్మణ్యం, కె. ఆర్. శ్రీనివాస అయ్యంగార్, పదవతిరావుగారివంటి ప్రముఖ పండితులు రచయితలు "త్రివేణి"కి సహకరించి, ఆ ప్రముఖ పత్రికకు విభిన్న రీతులలో స్టైలిలో వ్యాసాలు వ్రాసి ఆవున్నత్యానికి కృషి చేశారు.

మానవాత్మలో తొణికిన అభిరుచులు, జాతీయవాదం, సౌందర్యోపాసన, కళాత్మక సృష్టిలోను శ్రీ రామ కోటేశ్వరరావుకు ఎప్పుడూ విశ్వాసంవుండేది. అందుచేతనే ఆయన "త్రివేణి"ని భారత జాతి పునరుజ్జీవనానికి నూతన బరవడిగల సాధనంగా తయారుచేశారు. విభిన్నమైన సరళుల సమ్మేళనమే భారతీయ సంస్కృతి. భారత దేశంలో వివిధ రూపాలలో వున్న పమ్మేళ్యములను వెలుగులోకి తీసుకురావడమే శ్రీ రామ కోటేశ్వరరావు లక్ష్యం.

భారతీయ కవులు, రచయితలు వివిధ భాషలలో వ్రాసినవంటివన్నీ, అలాగే ఒకే విధమైన ఆలోచన అభిప్రాయాలు, అనుభవాలు వారి వ్రాతలలో కనిపిస్తున్నట్లు కనిపిస్తున్నది. వివిధ రకాల భారతీయ చిత్రకళ, సంగీతం, పుస్తకాలు, తదితర కళలకు ఉద్వేగంతో వకాలతనిచ్చిన సారూప్యం వుంది.

ఈ విధమైన సౌందర్యారాధన మన దేశంలో వ్యక్తపరిచేందుకు తమ చిత్రకళను అంకితం చేసుకుని శ్రీ రామ కోటేశ్వరరావు గారి ఉద్దేశం. కళ విశ్వజనీనమైన ప్రభావాన్ని చేయగలదని ఆయన గుర్తించారు. దానికి అడ్డు గోడలు లేవు. పదానంచి సంగీతాన్ని వెదజల్లేటప్పుడు కళ లేదా రాతినుంచి సౌందర్యాన్ని సృష్టించే శిల్పి ఒకే తరగతికి చెందినవారు. వారు జీవితంలో అజరామరమైన విలువలకోసం తపించే సాధకులు యాత్రికులు. అందుచేతనే 'త్రివేణి' గురించి ఆయన ఇలా చెప్పారు: అన్నదేశాలలోనగల సంస్కారవంతులైన స్త్రీ, పురుషులను సన్నిహితపరచి సోదరభావం పెంపొందించడానికి "త్రివేణి" కృషి చేస్తుంది. భారత దేశంలోను ఇతరచోట్లగం అన్ని రకాల సిద్ధాంత భావాలకు ఈ పత్రికలో అవకాశం వుంటుంది.

ఏ ఒక్కరు తాను నమ్మినభావానికి ధైర్యంతో అంటింతం కాలేరు. అయితే ఎన్ని ఇబ్బందులు ఎదురైనా అయనలో ఉత్సాహం చెదరలేదు. ఏ ఉన్నతాదర్శాలతో 'త్రివేణి' స్థాపించారో ఆ ఆశయాలనుంచి ఆయన దిగజారలేదు. నవీన ఆశయాలతో రాజీ పడలేదు. ఏ ప్రచారంకోసమైతే తమ పత్రికను ప్రారంభించారో వాటిని విడనాడలేదు.

బహుశా కాలాసుగుణంగా నడుచుకుని, పత్రికా దాయాన్ని పెంచే శిష్టికలను ఆయన ప్రవేశపెట్టి వున్నట్లయితే కథ మరో విధంగా వుండేది. అయితే నిస్సంశయంగా అటువంటి కథ చెప్పేందుకు ఆయనకు ఇష్టంలేదు. నమ్మిన దానికోసం విజయాన్ని త్యాగం చేయడంతో ఆయన సంతృప్తి చెందారు. సిద్ధాంతంకోసం పంపత్తిని త్యాగం చేయడంతో సంతృప్తి చెందారు. పత్రికకోసం విశ్వాసంతో ఆయనచేసిన అపూర్వ త్యాగంవల్లనే శ్రీ రామకోటేశ్వరరావు తమను ఎరిగిన వారితో నాటి నుంచి నేటివరకు గౌరవాన్ని, మన్ననలను పొందగలుగుతున్నారు.

ఆయనకు ఇప్పుడు 70 ఏండ్లు దాటాయి. ఆయనలో వార్ధక్యం ప్రవేశించి వుండవచ్చును. అవయవాలు వంగిపోయి వుండవచ్చును. అయితే ఆయన ఆత్మలో అగ్ని ఎప్పటివలెనే స్ఫజ్జరిల్లుతున్నది. ఆయనలో ఇప్పటికీ ఉత్సాహం వుంది.

ఈ వయస్సులో కూడా ఆయనకు తుదుకులలో ఉండే ఉత్సాహం, సౌందర్య పిపాస, సాహసం వున్నాయి.

మానవ గుణ సంపదయైన విశ్వాసం, స్థైర్యం, సహనశీలత, ధైర్యం శ్రీ రామ కోటేశ్వరరావుగారిలో విలక్షణత్వమై వున్నాయి. జీవితంలో మంచి విషయాలంటే ఆయనకు ఆసక్తి. మంచి పుస్తకాలు, సాహసం, సంభాషణలంటే ఆయనకు ప్రీతి. ఆయన విరాడంబరత్వాన్ని, స్నేహితుల పట్ల అవ్యాజపు రాగం, ఆయన వ్యక్తిత్వంతోపాటు విశిష్ట లక్షణాలు.

పెక్కుమంది తన జీవిత కాలంలో ప్రాపంచిక కోరికలవల్ల సంపాదించుకోవాలని కాంక్షిస్తారు. అయితే శ్రీ రామ కోటేశ్వరరావుగారి పెట్టుబడులన్నీ ఆయన మిత్రులైన ప్రజల హృదయాలలో వున్నాయి. ఆయనను ప్రశంసించడానికి, ప్రేమించడానికి అవి ఎన్నటికీ తరగవు.

(శ్రీ కోలవెన్ను రామకోటేశ్వరరావుగారికి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం వారు ఈ నెల 10 వ తేదీన హైదరాబాద్‌లో సన్మానం చేస్తున్న సందర్భంలో విజిలెన్స్ కమిషనర్ శ్రీ ఎం. శేషాచలపతిగారు పై వ్యాసాన్ని వ్రాశారు.)

జకార్తాలో భారతదౌత్య కార్యాలయం ధ్వంసం

"ఇండియా నశించాలి" అనే నినాదాలతో కొన్ని వేలమంది ఇండోనీషియా ప్రదర్శకులు దురాగ్రహంతో నేడు భారతి రాయబార కార్యాలయంలోనికి ప్రవేశించి భవనంలోని వస్తుసముదాయాన్ని పూర్తిగా ధ్వంసం చేశారు

జకార్తా, సెప్టెంబరు 9:

భారత రాయబార కార్యాలయంముందు ఇండోనీషియా ప్రభుత్వం కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు చేయలేదు. ఉన్న కొద్దిమంది పోలీసుబలగం ప్రదర్శకులను నిరోధించలేకపోయింది.

ఒక కారు, రాయబార కార్యాలయానికి చెందిన అనేక డాక్యుమెంట్లను ప్రదర్శకులు తగులబెట్టారు. ప్రదర్శకులు విపరీతంగా రాళ్ళురువ్వినప్పటికీ మన రాయబార కార్యాలయ సిబ్బందికి ఎవరికీ దెబ్బలు తగులలేదు.

రెండు కార్లకు బాగా దెబ్బలు తగిలాయి.

ఈ ఉదయం నుండి ప్రారంభమైన భారత వ్యతిరేక ప్రదర్శనలు పతాకస్థాయిని అందుకొన్నాయి. భారత సమాచార కేంద్రాన్ని ప్రదర్శకులు ఆక్రమించుకొన్నారు. నగరంలోని ఒక భారతీయ పాటశాలను ఆక్రమించుకోవటానికి ప్రదర్శకులు రెండుసార్లు ప్రయత్నాలు చేశారు.

ఇండోనీషియాలో భారత రాయబారి శ్రీ పేరళ రత్నం తీవ్రనిరసన తెలియజేసేందుకు ఇండోనీషియా విదేశాంగమంత్రి డా. సుబాంద్రియోను కలుసుకొనున్నారు.

ఇండోనీషియా ప్రభుత్వానికి పూర్తిగా సహకారం

ఆర్. ఎస్ ఎస్. కార్యకర్తలకు శ్రీ గోల్వాల్కర్ ఆదేశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9: దేశరక్షణలో ప్రభుత్వానికి సంపూర్ణంగా సహకరించవలసిందిగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం కార్యకర్తలను, సంఘ నాయకులు ఎం. ఎస్. గోల్వాల్కర్ ఆదేశించారు.

రాజమండ్రి జైలులో డిటెన్యూల నిరశన వ్రతం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 7: రాజమండ్రి జైలులోని 36 మందిలో 31 మంది, నిన్నటి నుంచి మూడు రోజులు నిరాహారదీక్షను ప్రారంభించి చేస్తున్నారు.

బేషర్తుగా విడుదల చేయాలనే ఏకోర్కెతో సహా, 150 రూపాల జీవన భత్యం వారివారి కుటుంబాలకు యివ్వాలన్నది కూడా వారి కోరికలలో ఉన్నది.

తతిమ్మా, 5 గురు డిటెన్యూలు, ఆస్పత్రిలో ఉన్నందున నిరాహారదీక్షలో పాల్గొనడం లేదు. పాతే నిరాహార దీక్ష చేస్తున్న వారు నిమ్మరసం, ఉప్పు కలిపిన పంచినీరు త్రాగుతున్నారు అని అధికారికంగా తెలుస్తున్నది.

హతాశుడైన శత్రువు తెగింపు



పాకిస్తాన్ దుండగులు ఆగస్టు 9 వ తేదీన దొంగచాటున కాశ్మీర్‌లోని గంగాబల్ గ్రామంలో ప్రవేశించినప్పుడు గ్రామస్థులు. గంగాబల్ శ్రీనగర్‌కు నలుదిక్కులా ఉంది. ప్రజలు ఇచ్చిన ఆచూకీపై దీనిని కనిపెడిన పోలీసు అధికారులను 6 వ పేజీలో చూడవచ్చు

థాంట్ యత్నం విఫలమైతే

కామన్వెల్త్ దౌత్యం

లండన్, సెప్టెంబర్ 9 : భారత్—పాకిస్తాన్ మధ్య ప్రస్తుత పోరాటం విరమింపచేయుటానికి ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి తలపెట్టిన యత్నాలు విఫలమయ్యే పక్షంలో ఉభయదేశాలకు కామన్‌వెల్త్ ప్రధానుల శాంతిదవుత్య బృందాన్ని పంపడం సంభవమని అభిజ్ఞ వర్గాలవారు పేర్కొన్నారు.

కామన్‌వెల్త్ దేశాలతో బ్రిటన్ జరుపుతున్న సమాలోచనలలో ఇట్టి పథకం రూపొందించింది. భారత్, పాకిస్తాన్‌లకు ఆయుధాల సరఫరాను తాత్కాలికంగా నిలిపివేసినట్లు బ్రిటన్ నిన్న ప్రకటించింది.

కెనడా ప్రధాని లెస్టర్ పియర్‌సన్, కెన్యా అధ్యక్షుడు జోమో కెన్యాట్టా, నైజీరియా ప్రధాని సర్ అబూబాకర్ తఫావాబాలేవా శాంతి దవుత్య బృందంలో సభ్యులుగా పాల్గొనగలరని బ్రిటన్ దవుత్య వర్గాలలో విశ్వసిస్తున్నది.

కామన్‌వెల్త్ రాజ్యాలు కోరే పక్షంలో ఈ దవుత్య బృందానికి తాను నాయకత్వం వహించగలనని బ్రిటన్ ప్రధాని హెరల్డ్ విల్సన్ ప్రకటించినట్లు కూడా ఈ వర్గాల వారు పేర్కొన్నారు.

ఈ పథకం వివరాలను రూపొందించడానికి బ్రిటన్ ప్రభుత్వ కామన్‌వెల్త్ వ్యవహారాల మంత్రి ఆర్థర్ బాటమ్‌లీని అదే పంచడం జరిగినట్లు తెలుస్తున్నది.

భారత్, పాక్ పోరాటంపై బ్రిటన్ వైఖరిని తెలియపరుచుటకు సోమవారం నాడు శ్రీ హ్యారల్డ్ విల్సన్ పంపిన లేఖలు కామన్‌వెల్త్ దేశాల చర్చిస్తుంది.

భారత్‌కు చైనా బెదరింపు: కవ్వింపు చర్యలు సాగిస్తున్నట్లు ఆరోపణ

హాంగ్‌కాంగ్, సెప్టెంబరు 9:

తమ సరిహద్దులలో భారత్ కొత్తగా కవ్వింపుచర్యలు జరుపుతున్నట్టు చైనా ఆరోపించింది తిరుగుబాటుదారులపట్ల భారత ప్రభుత్వం అనుసరిస్తున్న రాజ్య విస్తరణ చర్యలను చైనా తీవ్రదృష్టితో చూసి తమ రక్షణ బలాలను ఎక్కిష్టం చేసుకొని, సరిహద్దులలో జాగ్రత్తను ఉద్దీపింపచేయగలదని పెకింగ్ హెచ్చరించింది.

చైనా భారత ప్రభుత్వానికి పంపిన ఒక పత్రంలో పై హెచ్చరిక చేసినట్టు నవ చైనా వార్తాసంస్థ తెలిపింది.

భారత ప్రభుత్వం కాశ్మీర్‌లో సాయుధ దురాక్రమణ సాగిస్తున్న ఈ తరుణంలో చైనా—భారత సరిహద్దులో సాగిస్తున్న కవ్వింపు చర్యలు యథాలాపంగా జరిగినవి కావని, చైనా తన పత్రంలో పేర్కొన్నది.

గతవారంలో చైనా—భారత సరిహద్దులోని పశ్చిమరంగంలో భారతీయదళాలు చైనీస్ భూభాగాన్ని ఆక్రమించినట్టు చైనీస్ ప్రజలను ఆరోపిస్తూ, దనికి భారత్ ప్రభుత్వానికి నిందను వేశారు.

చైనా తన రక్షణ బలాలను పటిష్టం చేసుకొని, తన సరిహద్దులలో జాగ్రత్తను పెంపొందించవలసి వున్నదని తన పత్రంలో పేర్కొన్నది.

ప్రభుత్వాధినేతల నుంచి సమాధానాలు అందినట్లు తెలుస్తున్నది. వచ్చే ఆదివారం నాడు ఈ పథకంపై బ్రిటన్ మంత్రివర్గం చర్చిస్తుంది.

మద్రాసులో బ్లాక్ అవుట్

మద్రాసు, సెప్టెంబర్ 9 : మద్రాసు నగరంలో నేటి నుంచి పరిమితమైన "బ్లాక్ అవుట్"ను అమలు చేయాలని మద్రాసు ప్రభుత్వం నిర్ణయించింది.

నేడు ముఖ్యమంత్రి భక్తవత్సలం తమ అనుయాయులను (మంత్రి వర్గం) ఆత్మీయ సరంగా సమావేశం చేసి పరిస్థితులను వివరించారు.

కూచ్ బీహార్‌లో పాక్ కాల్పులు

కూచ్ బీహార్, సెప్టెంబర్ 8 : పాక్ తుపాకి దళాలు నేటి రాత్రి 10 గంటలు దాటిన వెంటనే కూచ్ బీహార్ జిల్లాలోని బుర్జాతనే పట్టణంపై కాల్పులు జరిపాయి.

భారత పక్షదళాలు ఎదురు కాల్పులు జరిపి సమర్థంగా తిప్పుకున్నాయి. ఎంటసేపు భారత్‌దళాల కాల్పులు జరిపి ప్రతిరోధం అటుపట్టింపాయి. ఈ సందర్భంలో గాయపడిన లేదా మృతిచెందిన వారి వివరాలు ఏవీ తెలియరాలేదు.

'భారత్ దురాక్రమణ'

చైనా తీవ్రంగా పరిశీలిస్తున్నదట

హాంకాంగ్, సెప్టెంబర్ 8 : పాకిస్తాన్ అధీనంలోవున్న కాశ్మీర్ ప్రాంతంపై భారత దేశం దురాక్రమణ జరిపిందని పేర్కొంటూ ఈచర్యలను చైనా తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు నవచైనా వార్తాసంస్థ నేడు పేర్కొన్నది.

చీరాలలో ఆంధ్రరత్న కాంస్య విగ్రహావిష్కరణ

చీరాల, సెప్టెంబరు 8 : ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారి కాంస్యవిగ్రహం ఆవిష్కరణ సెప్టెంబరు 10వ తేదీన ఘనరీతిగా జరుగుతుందని ఆంధ్రరత్న స్మారక సంఘం కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య తెలియజేస్తున్నారు. బాలీయ అత్యవసర పరిస్థితి దృష్ట్యా కాంగ్రెసు అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి తమకార్యక్రమాలన్నీ రద్దు చేసుకున్నట్లు టెలిగ్రాములు వచ్చాయని శ్రీ కోటయ్య తెలియజేశారు.

బోనస్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9:

ప్రభుత్వం ప్రతిపాదించిన కొద్ది మార్పులతో నేడు లోక్‌సభ బోనస్ బిల్లును ఆమోదించింది.

బోనస్ సంఘం చేసిన సిఫార్సులను అనుసరించి తాము చేసిన సవరణలను సభవారు ఆమోదించలేదని కమ్యూనిస్టు సభ్యులన్నారు.

బోనస్ సంఘంలో యజమానుల ప్రతినిధి అయిన శ్రీ అంబేడ్కర్ ప్రాసిన నివేదికను అనుసరించే ప్రభుత్వం తన బిల్లును రూపొందించటం ఒక కుట్ర సాంప్రదాయమని శ్రీ ఇంద్రజిత్ గుప్త, (కమ్యూనిస్టు) శ్రీ డి. సి. శర్మ (కాంగ్రెసు) ప్రభుత్వాన్ని విమర్శించారు.

కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య ప్రసంగిస్తూ తమకంటే ముందు ఈ శాఖను నిర్వహించిన మంత్రి శ్రీ నందా బోనస్ సంఘం సిఫార్సులు ఏకగ్రీవంగా లేకపోతే ప్రభుత్వానికి బిల్లు ఏ విధంగానయినా తయారుచేసే హక్కు వుంటుందని ప్రకటించిన విషయం గుర్తు చేశారు.

ముందు కేటాయించినదాని కంటే అయిదు రెట్లు ఎక్కువకాలం 25 గంటలు ఈబిల్లుపై చర్చ జరిగింది. 275 సవరణలను ప్రతిపాదించటం జరిగింది.

తమకు అనువైన విధంగా బోనస్ చెల్లింపు విషయమై యజమానులతో ఒప్పందం చేసుకొనే హక్కు ఈ బిల్లు ద్వారా ఉద్యోగులకు కలుగుతుంది. ఈ మేరకు ప్రభుత్వం ప్రతిపాదించిన సవరణ ఆమోదించటం జరిగింది.

గత మే 29 వ తేదీ నరకు న్యాయస్థానాలలో వున్న పూర్వపు బోనసు చెల్లింపు కేసులకు కూడ ఈ బిల్లు వర్తిస్తుందనే సవరణ ఒకటి సభవారు ఆమోదించారు.

పాకిస్తాన్‌గుండా వెళ్లే జల మార్గాల రవాణా సంస్థలకు ఈ బోనసు బిల్లు వర్తించదు. ప్రభుత్వం ఏర్పాటు చేసే ఆర్థిక విషయ సంస్థలకు ఈ బిల్లును వర్తింపచేయకుండా వుండే హక్కు ప్రభుత్వానికి వుంటుంది.

ఒప్పందాలు, అవార్డులద్వారా బోనస్ చట్టం అమలు

లోక్‌సభలో కార్మికమంత్రి శ్రీ సంజీవయ్య వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8:

కొత్త బోనస్ చట్టంక్రింద ప్రతి సంస్థ తన ఉద్యోగులతో చేసుకొన్న ఒప్పందంద్వారా కాని, ప్రభుత్వం ఎకటించిన అవార్డులద్వారా కాని నిర్దిష్ట ఒప్పందాలపై బోనస చెల్లించవలసి వుంటుందని కేంద్ర కార్మికమంత్రి శ్రీ సంజీవయ్య నేడు లోక్‌సభలో చెప్పారు.

ప్రస్తుతం సభవారి పరిశీలనలో ఉన్న బోనస్ బిల్లులో బోనస్ చెల్లింపుపై నిర్దిష్టమైన నిబంధన ఏదీ లేదన్నారు.

బిల్లులోని అంశాలను అమలు జరపని యజమానులు నుంచి బోనస్ బకాయిలు రాబట్టడానికి అవకాశం కల్పించాలని శ్రీ ఇంద్రజిత్ గుప్త, శ్రీ హీరేన్ ముఖర్జీ (కమ్యూనిస్టు) ప్రతిపాదించిన సవరణను వ్యతిరేకిస్తూ శ్రీ సంజీవయ్య పై విధంగా అన్నారు.

(గతిక్రిత కనిష్ట బోనస్ నిర్ణయించేందుకు ఈ బిల్లు ఉద్దేశించ బడింది.) మంత్రి సవరణ ఆమోదం జరగాలు రాబట్టే ఒక క్లాజును సభ వారు ఆమోదించారు.

సభ నేడుబిల్లు ద్వితీయ పఠనాన్ని కొన్ని సంస్థలకు ఈ బోనస్ చట్టం పొగించింది కొన్ని సంస్థలకు నిబంధన (క్లాజు 32)ను మినహాయించాలన్న నిబంధన (క్లాజు 32)ను ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు.

భవిష్యత్తులో ప్రభుత్వ రంగంలో పెట్టే ఆర్థిక సంస్థలు విదేశాలకు పోటీ పడ్డానికి పరుచునే భూతల సంస్థ, ఇవాళ సంస్థలకు బిల్లు మినహాయింపును పొడిగించాలన్న ప్రభుత్వం సవరణలను కూడా వెనక్కు నుంచి సభ్యులు వ్యతిరేకించారు.

ప్రభుత్వం సవరణలను మంత్రి సమర్థిస్తూ కొత్త ఆర్థిక సంస్థలు మినహాయింపులో ఉండడంలో నిపుణుల ఏమీ నష్టపడుతున్నారు.

ప్రభుత్వ హామీ సంస్థ, సమాజ, ఖనిజాల వాణిజ్య సంస్థలను మినహాయించాలని కోరడం జరగలేదని ఆయన స్పష్టం చేశారు.

శ్రీ ఎస్. బండేకర్ (స్వతంత్ర పార్టీ) మాట్లాడుతూ "కాంట్రాక్టు కూలీ" లకు కూడా ఈ మినహాయింపును విస్తరించాలని కోరారు.

రేపు కార్మికులను మినహాయించినా, వివిధ రకాల కార్మికసంఘాలు అధ్యక్షులు ఈసమస్యపై కార్మికులతో సంప్రదిస్తున్నారని, ఒప్పందం కుదరనిచో, మధ్యవర్తిత్వానికి పంపే విషయం ప్రభుత్వం పరిశీలిస్తుందని మంత్రి చెప్పారు.

ప్రభుత్వాల పరిధిలోనివని పని వ్యతిరేకించి "మినహాయింపుల జాబితా" విస్తరించాలని ప్రభుత్వం చేసిన సవరణను అమోదించింది.

బోనస్ చెల్లింపుపై పారిశ్రామిక వివాదం కలకాలానికి సంబంధించిన ఒక ప్రభుత్వ సవరణ ఆమోదించ బడింది.

1965 మే 29 వరకు విచారణలో వున్న బోనస్ చెల్లింపును సంబంధించిన పారిశ్రామిక వివాదం విషయంలో న్యాయస్థానం ఈ కొత్త చట్టం నిబంధనల కింద బోనస్ చెల్లింపు జరుగుతుంది.

ఈ బిల్లులో పొందుపరచిన సూత్రాలకు అనుగుణంగా ఒక పథకం విధానం ఏర్పాటులో న్యాయ ఉద్యోగులు బోనస్ ఒప్పందాలు కుదుర్చుకోవడానికి మంత్రి శ్రీ సంజీవయ్య ప్రతిపాదించిన సవరణతో అమోదం కల్పించబడింది.

ఈ బిల్లు ఏలని కార్మికులకు పెన్షన్ లాభం లభించడంలో రకరకాల సమస్యలు ఉన్నాయని మాదిరి ఎటగులో కార్మిక ప్రతినిధులు అన్నారు.

పోలింగ్ సమయానికి సంఖ్యలు కల్గిన 101 మంది సభ్యులున్నారు. వారిలో 85 మంది బిల్లుకు అనుకూలంగానూ, 16 మంది వ్యతిరేకంగాను ఓటు చేశారు.

చండీఘర్‌లో కర్ఫ్యూ

చండీఘర్, సెప్టెంబరు 8 : చండీఘర్ విమానాశ్రయం ప్రాంతంలో నేటినుంచి కర్ఫ్యూ విధించారు. ఇది ప్రతిరోజూ సాయంకాలం నుంచి ఉదయం వరకు అమలులో ఉంటుంది.

జైపూర్‌లో బ్లాకౌట్

జయపూర్, సెప్టెంబరు 8 : విమాన దాడులనుంచి రక్షణకుగాను జయపూర్‌లో నేటి రాత్రి బ్లాకౌట్ అమలు జరిపారు.

ఆయూబ్ ఖాన్‌కు సుకర్నో సహాయం

భారత్‌పై జరుపుతున్న యుద్ధంలో

జకార్తా, సెప్టెంబర్ 8:

భారత, పాకిస్తానీల మధ్య జరుగుతున్న పోరాటంలో పాకిస్తానీకు సహాయం చేయగలదని ఇండోనేసియా ప్రభుత్వ ప్రతినిధి నేడిక్కడి వెల్లడించారు

ఇండోనేసియా సహాయాన్ని పాకిస్తాన్ అభ్యర్థించింది.

పాకిస్తాన్‌కు ఏవిధంగా సహాయం చేయాలనే విషయంపై శ్రీ సుకర్నో నేటిరాత్రి ఉన్నతాధికారులతో చర్చించారని ఇండోనేసియా ఉపప్రధాని డాక్టర్ సాలే ఈరోజు ఇక్కడ తెలిపారు.

శ్రీ సుకర్నో ఇవాళ ఇక్కడ తన విదేశాంగమంత్రి డాక్టర్ సుబాండ్రియాతో సమావేశాలు జరిపారు.

అనంతరము శ్రీ సుబాండ్రియో విలేకరులతో భారత యుద్ధప్రమాదం ఎదుర్కొనేందుకు పాకిస్తాన్‌కు తోడ్పడుటం కొత్త స్వాతంత్ర్యం పొందిన దేశాల కర్తవ్యమని అన్నారు.

పాక్‌కు సైనిక సహాయం: టర్కీ, ఇరాన్‌ల ఆలోచన

అంకారా, సెప్టెంబర్ 8 : పాకిస్తాన్‌కు సైనిక సహాయం చేయడానికి సంబంధించి టర్కీ, ఇరాన్ ప్రధానమంత్రులు రెండు భద్రతా సమావేశం ఏర్పాటుచేయడం టర్కీ ప్రధాని ప్రకటించారు.

పాకిస్తాన్ రాయబారి నేడు అధ్యక్షుడు శ్రీ సునర్సెల్‌తో చర్చలు జరిపిన తర్వాత ఈ ప్రకటన వెలువడింది. పాకిస్తాన్ రాయబారి కొద్ది అభ్యర్థనను చేసినట్లు తెలుస్తున్నది. మధ్య ఆసియా రక్షణ కూటమి (సెంటో) సభ్యులందరి ఆమోదంతో ఈ ప్రణాళిక అమలు జరుగుతుందని టర్కీ ప్రధాని చెప్పారు.

ప్రస్తుత పరిస్థితికి భారతదేశానికి బాధ్యత అని టర్కీ ప్రధాని ఆరోపించారు.

టర్కీతోగాని, ఇరాన్‌తోగాని, అమెరికాతోగాని (ఈ మూడు సెంటో సభ్యులు) తమకు చర్చలు జరపడమనుకోలేదని లండన్‌లో బ్రిటిష్ విదేశాంగశాఖ ప్రతినిధి స్పష్టం చేశారు.

నాగార్జునసాగర్‌కు 10 కోట్లు కేటాయింపు

రాజ్యసభలో కె. ఎల్. రావు ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8—1965-66 సంవత్సరంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 10 కోట్ల రూపాయల మేరకు కేటాయిస్తున్నట్లు, ఈ ప్రాజెక్టు నిర్మాణ వ్యయానికి కేంద్ర ఋణ సహాయంలోనుంచి రు చేస్తున్నట్లు కేంద్ర నీటి పారుదల శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ఇవాళ రాజ్యసభలో తెలియజేశారు.

ప్రస్తుత సంవత్సరంలో అదనపు సహాయం మంజూరు చేసే విషయం పరిశీలనలో వున్నట్లు మంత్రి వివరించారు.

—:o:—

రంగూన్ - కలకత్తాల మధ్య విమాన సర్వీసు రద్దు

రంగూన్, సెప్టెంబర్ 8—రంగూన్—కలకత్తాల మధ్య నిత్యమూ తిరిగే విమాన సర్వీసును నేటినుంచి రద్దు చేసినట్లు బర్మా ఎయిర్‌వేస్ వారు ప్రకటించారు. ఈ ప్రకటన నేటినుంచి అమలులోకి వస్తుంది. విమాన సర్వీసు రద్దు కారణాలు ఏమీ ఆ ప్రకటనలో పేర్కొనలేదు.

ఖాందసారి పంచదార మిల్లు
అమ్మకమునకు
శ్రీకాకుళం జిల్లా, రణజం దగ్గరి నుంచి కండెమిలో పనిచేస్తున్నది, రోజుకు 75 టన్నులు కెపాసిటీగల క్రైసిస్తో ఖాందసారి పంచదార మిల్లు అమ్మకమునకు గలదు.
వివరములకు :
చోడే వీరరాజు,
మున్సిఫ్ కోర్టు, పక్కన, పిఠాపురం,
గాంధీనగరం, కాకినాడ.
SWASTIK

ప్రాతఃకాలపు గులాబివలె
మృదుత్వ, సుగంధములతో
కేరళ
రోజ్
సబ్బు

కేరళ సోప్స్ అండ్ ఆయిల్ కా
సోప్ ఇన్‌స్టిట్యూట్ డివిజన్, కాలికట్—14
(కేరళ ప్రభుత్వ సంస్థ)
విశాఖపట్నం, శ్రీకాకుళం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలకు డిస్ట్రిబ్యూటర్స్ : శ్రీపాద నరసింహం బ్రదర్స్, జవహర్‌పేట, కాకినాడ.
sista's

గ్రీస్ ప్రభుత్వ స్కాలర్‌షిప్స్ 1965-66
ఆర్కియాలజీ మరియు యాంటిక్విటీస్ మరియు గ్రీక్ భాషల యందు పోస్టు గ్రాడ్యుయేట్ విద్యల నభ్యసించుటకై ఇండియా—గ్రీస్ దేశముల మధ్య స్కాలర్స్ ఎక్సుచేంజి ప్రోగ్రామ్ క్రింద గ్రీస్ ప్రభుత్వము మంజూరు చేయు రెండు స్కాలర్‌షిప్పులను పొందగోరు భారతీయుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.
కాలపరిమితి, విలువ : ఈ స్కాలర్‌షిప్పుల కాలపరిమితి 10 నెలలు. వానికి ఇచ్చు జీతము నెలకు 3500 డ్రాక్మాస్ (డాలర్లు 120 లేక రు 572)
షరతులు, అర్హతలు : అభ్యర్థులు యీ క్రింద వివరించిన విద్యార్హతలు మరియు అనుభవము పొందియుండవలెను.
(ఎ) ఆర్కియాలజీ : ఎనిషియంట్ ఇండియన్ హిస్టరీ లేక ఆర్కియాలజీ అండ్ రిలిజియస్ యందు II క్లాస్ ఎం.ఎ. డిగ్రీ / సజ్జక్టు బోధించుటలో మాస్టర్స్ డిగ్రీ తరువాత కనీసము రెండుయేండ్ల అనుభవము.
(బి) ఎకిస్టిక్స్ : కనీసము II క్లాస్ బ్యాచులర్స్ డిగ్రీ / ఆర్కిటెక్చర్/టౌన్ ప్లానింగ్/సివిల్ ఇంజనీరింగునందు డిప్లమా లేక ఎకనామిక్స్/జాగ్రఫీ/ సోషల్ సైన్సు నందు కనీసము II క్లాస్ మాస్టర్స్ డిగ్రీ మరియు టౌన్ ప్లానింగ్ అర్హత పొందుటలో సూచించిన విధంగా కనీసము అనుభవము లేక పైన తెలిపిన అర్హతలు పొందిన తరువాత టౌన్ ప్లానింగ్ నందు సమాన బోధనానుభవము.
(సి) గ్రీకు భాష : (i) కనీసము బాచిలర్స్ డిగ్రీ మరియు (ii) ఇండియాలో గల గ్రీకు భాషలోని హెచ్చు అర్హతలు.
వయస్సు : తేది 1 సెప్టెంబరు, 1965 నాటికి 35 యేండ్లకంటే అభ్యర్థి వయసు హెచ్చుగా నుండరాదు.
కడపటి తేది : దరఖాస్తు లందుకొనుటకు కడపటి తేది 25 సెప్టెంబరు 1965.
నిర్ణీత దరఖాస్తు ఫారములకు ఇతర వివరములకు 23 సెం. మీ X 10 సెం.మీ కొలతల కవరుపై సొంత అడ్రసు వ్రాసి స్టాంపు వేయక పంపి పొందవచ్చును. కవరుపై "గవర్నమెంట్ ఆఫ్ గ్రీస్ స్కాలర్‌షిప్స్ 1965—66" అనికూడా వ్రాయవలెను.
మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా
సెక్షన్ ES-2, 'A' బ్లాక్, కర్జన్‌రోడ్ బారక్స్, న్యూఢిల్లీ-1
DA-65/266

మిమ్మలిని మీ కళ్లు మోసపుచ్చినా

ఎస్ట్రెలా మాత్రము ఎప్పటికీ మోసపుచ్చదు!
ఎస్ట్రెలా
బ్యాటరీస్
-చీకటిలో మీ చెలికాడు
SHBI-EB-15 TL

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసునామ సం. భాద్రపద శు॥ పూర్ణిమ 1965 సం. సెప్టెంబరు 10 శుక్రవారం శుక్ల॥ పూర్ణిమ : తె. 3—35 ; అభిజిత్ : రా. 7—27 ; వర్జ్యం : రా. 2—26 మొదలు 4—10 వరకు.

1965 సం. సెప్టెంబరు 11 శనివారం శని॥ పాడ్యమి : తె. 4—53 ; పూ. భా : రా. 9—26; వర్జ్యం : లేదు.

ఆంధ్రపత్రిక

ఒడులేయని యొనరించిన
వరవర త్రియము తన మహబలునకును దా
కొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములకెల్లన్.
(మహాభారతము)

శ్రీ విశ్వావసునామ సం. భాద్రపద శు॥ పూర్ణిమ
శుక్రవారం

కుట్రదారులు కృతఘ్నులు

—— ○ ——

భారతదేశం మీద యుద్ధం ప్రారంభించిందో లేదో పాకిస్తాన్ ఆయా దేశాల సహాయాన్ని అర్థించటం మొదలు పెట్టింది. సీటో సహాయం ఇవ్వగన్నది. సెంటోను అడిగితే లాభం లేకపోయింది. చైనా అండ పాకిస్తాన్‌కు ఎప్పుడూ వుండనే వుంది. ఈ అండతో భారత దేశంమీద చైనా ఇంకో దాడిని నడిపించేటంత వరకు పోతుందా అన్నదే ఇక్కడి ప్రశ్న. ఈ ప్రశ్నకు ఇంకా నిరర్థకమైన సమాధానం లభించడం లేదు.

అటువల చైనా విదేశాంగ మంత్రి చెన్‌యీ కరాచీలో ఆగడం, ఆయన పాకిస్తాన్ విదేశాంగ మంత్రితో మంతనాలు సాగించడం, పాక్ దురాక్రమణను ధర్మయుద్ధంగా చైనా ఆదరించి మన్నిస్తూ ఉండడం, పాకిస్తాన్‌లో ముజాహిదులకు శిక్షణ ఇస్తుండడం, ఇవన్నీ ఈవ్యవహారంలో చైనా కుట్ర కూడా ఉన్నదని రుజువు చేస్తున్నాయి. ఇందుకు ఉదాహరణగా ఇప్పుడు చైనా భారత దేశాన్ని హెచ్చరించడం కూడా మొదలు పెట్టింది. పాకిస్తాన్ సరిహద్దులను భారత దేశం "అతిక్రమించడాన్ని" గురించి తాము చాలా తీవ్ర వైఖరిని అవలంభిస్తున్నట్లు ఒక హెచ్చరిక చేసింది. ఇప్పుడు భారత చైనా సరిహద్దులలో భారత దేశం ఏవో ఉద్రేకాలను రెచ్చగొడుతున్నట్లు ఆరోపిస్తు ఒక లేఖను భారత ప్రభుత్వానికి అందజేసింది.

ఇవన్నీ చూస్తే ఒక్క భారత దేశమే గాక ఇతర అగ్ర రాజ్యాలు కూడా చైనా ఏమి చేస్తుందోనని ఆందోళన చెందడం సహజం. అయితే ఇప్పుడు భారత దేశం చైనాతో తమ సరిహద్దులను ఎంత మాత్రం అప్రమత్తంగా ఉంచలేదు. చైనా ఏమి చేసినా గట్టి జవాబు ఇవ్వడానికి సిద్ధంగా వుంది.

ఇప్పుడు చైనా ఈ వ్యవహారంలో ఈ విధంగా జోక్యం పెట్టుకోవడం వల్ల పాకిస్తాన్ చైనాలు భారత దేశం మీద యుద్ధపు కుట్రను పన్నాయని విదితం అవుతున్నది. ఇది భారత్‌కై పాకిస్తాన్ సాగించిన దురాక్రమణ సంగతి ఎత్తకుండా భారత దేశం పాకిస్తాన్‌లో ఏమో చేసిందని వాదిస్తున్నది. చైనా కుటిల నీతికి పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్ ఖాన్ సాగిస్తూ వచ్చిన, సాగిస్తున్న ప్రచారాలకి అంత మాత్రం తేడా లేదు. పాకిస్తాన్ అనుసరిస్తున్న యుద్ధ పద్ధతులు చైనా సమానాలలోనే ఉండటం ఇక్కడ గమనించవలసిన విషయం.

అంతేగాక ఇప్పుడు భారత్ మీద పాకిస్తాన్ సాగిస్తున్న యుద్ధం పెద్ద కుట్ర అనడానికి, ఇందులో చైనా చెయ్యి ప్రధానంగా వున్నదని చెప్పడానికి ఇంకో కారణం కూడా వున్నది.

సీటో, సెంటోల సహాయం రాదని తేలిపోయిన వెంటనే పాకిస్తాన్ ఇండోనీసియా, టర్కీ, ఇరాన్‌లను సహాయం కోరింది. ఇందులో టర్కీ, ఇరాన్‌ల సంగతి ఎట్లా వున్నా, ఇండోనీసియా మాత్రం అత్యంత ఔద్ధత్యంతో వ్యవహరిస్తున్నది. డాక్టర్ సుకర్ణో పాకిస్తాన్‌పట్ల సానుభూతిని ప్రదర్శించి వున్నారు. నూతనంగా పైకి వస్తున్న రాజ్యాల సంగతి ప్రస్తావించారు. ఈ రాజ్యాలన్నీ పాకిస్తాన్‌కు సహాయం చేయాలని కూడా డాక్టర్ సుకర్ణో ఉద్బోధ.

అంతేగాక క్రమశిక్షణ లేని శాడీలను గూడా రెచ్చగొట్టి జకర్తాలోను సురబయాలోను భారత దేశ దౌత్య కార్యాలయాలపైన దాడులు చేయించడం కూడా జరుగుతున్నది. ఈ దాడులు కూడా ఇప్పుడు యుద్ధం క్రింద కొనసాగుతున్నవి. ఇటువంటి అల్లర్లను చేయించకపోతే నిలువ లేంతటి పనికిమాలిన స్థితిలో ఇండోనీసియా ఇప్పుడు పడిపోయిందన్నట్లు భావించవలసి వస్తున్నది. దీని అంతటా బట్టిచూస్తే భారత దేశంమీద సాగుతున్న కుట్రలో పాకిస్తాన్ చైనాలతో పాటు ఇండోనీసియా కూడా భాగస్వామి అని మాతంగా పైకి వస్తున్న రాజ్యాలనుకూడా ఈ కుట్రలో చేర్చడానికి ఈ దేశాలు ప్రయత్నం చేస్తున్నాయని విదితం అవుతున్నది. ఈకుట్ర ఉద్దేశం లో ఇండోనీసియా తన అవతరణకేమి, ఆ దేశంపైకి రావడానికేమి, భారత దేశంచేసిన సహాయం విస్తరించినట్లయింది.

అవును. మలేసియా భూభాగాన్ని కాజేయాలని ఇండోనీసియా పిచ్చ. భారత భూభాగాన్ని కాజేయాలని చైనా పాకిస్తాన్‌ల ఎత్తు. ఈ మూడు రాజ్యాలు ఒకే పద్ధతి, ఒకే బుద్ధి కలిగినవి కావడంతో ఈ త్రైరాజ్య కుట్రకు తగు ఉపపత్తి ఏర్పడి పోయింది. అందుచే ఈ మూడు రాజ్యాలు భారత దేశంపై అకారణ వైరంతో పని చేస్తున్నాయి. ఈ విషయాన్ని ప్రపంచ మంతా గుర్తించింది. ఇప్పుడు పాకిస్తాన్ భారత దేశంపై సాగిస్తున్న యుద్ధంలో ఇంత అర్థమున్నగని గ్రహించాలి. ఈ కుట్రను ఎదుర్కొనడంలో భారత్‌కు అన్నివిధాలుగాను మద్దతు ఇవ్వడానికి ప్రయత్నించాలి. అట్లా చేయని యెడల ప్రపంచంలో స్వతంత్ర రాజ్యాలు స్వాతంత్ర్యం పట్ల, స్వేచ్ఛపట్ల, ప్రజాస్వామ్యం పట్ల బాధ్యతలను విస్మరించి స్వార్థచింతనతో వ్యవహరిస్తున్నాయనిఅర్థం చేసుకోవలసి ఉంటుంది. ఏది ఎట్లావున్నా, భారత దేశం మాత్రం స్వాతంత్ర్యానికి, ప్రాణానికి సమగ్రతకు భంగపాటు సహించదను.



ఆంధ్రరత్న కాంస్య విగ్రహ స్థాపన ప్రయత్నాల చరిత్ర

గడచిన శతాబ్దములో వాటిల్లిన రాజకీయ సామాజిక రంగములోని పరివర్తనములు మూలముగ భారత సర్వ జనీన సంక్షేమ కార్యక్షేత్రమున దుమికిన గణనీయులగు నాయకులలో శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణయ్య గారు అగ్రగణ్యులు. అసాధారణ వైశిష్ట్యమునకు నెలవైన వారి వ్యక్తిత్వము బహుముఖ ప్రజ్ఞ, విస్తృత ప్రతిభా సంపన్నత ఉగ్గడింప దగినవి.

—డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్.

ఈ ప్రపంచములో ఎందరో మహా వ్యక్తుల ఉద్యానములను నేను వింటిని. వీరందరిలో శ్రీ గోపాలకృష్ణుడే మిన్న. అతడు లక్షలాది ప్రజలను వశమొనర్చు కొనుటలో నెట్టి యబ్బురము లేదు.

డాక్టర్ కట్టమంచి రామలింగా రెడ్డి రాష్ట్రపతి శ్రీ ఎస్. రాధాకృష్ణ పండితుడు శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారి వ్యక్తిత్వమును గూర్చి సూక్ష్మ ప్రాయముగా వెలిబుచ్చిన వాక్యము శాంతయు సమర్థనీయములు. ఆంధ్ర రత్నములో సహధ్యాపకత్వమును రాజమండ్రిలో వెలసిన వారగుటచే వారి పాండిత్యమును, బహుముఖ ప్రజ్ఞను సంపూర్ణముగా ఆకళింపు జేసుకొనిన మహా మనీషియగు శ్రీ రాధాకృష్ణ పండితుని, ప్రముఖ విద్యా వేత్త యగు డాక్టర్ సి. ఆర్. రెడ్డి వలుకుల కన్న మిన్నగా ఆంధ్ర రత్నను గూర్చి వ్యాఖ్యానించుట అసంభవము.

స్వర్గీయ ఆంధ్ర రత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య సమకాలికుల కొకు చెందు అదృష్టమును నాకు లభించలేదు. నా విద్యార్థి దశను గడుపక మునుపే వారు కీర్తి శేషులైరి. నాలేత వయస్సున నామనః ఫలకముపై ముద్రితములైన ఆ మహనీయుని దివ్యస్మృతులు ప్రభావమే నేడిచ్చట జరుగుచున్న యీ కాంస్య విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమ నిర్వహణకు సన్నుత్సాహపరచెను. నాటి నా మధుర స్మృతులను మాత్ర ప్రాయముగ వివరీకరించుట నా కర్తవ్యము:

అది 1929 జూన్ నెల. నేనుప్పుడు పోర్టు ఫారంపూర్తి చేసి వేసవి సెలవులగుటనే మా స్వగ్రామమగు నిడుబ్రోలు నుండి మా అక్కగారి గ్రామమగు ఈపూరుపాలెమునకు వచ్చితిని. ఆ గ్రామమునకు బి. ఎల్. టి. డి. కంపెనీకి మధ్యన రామనగరు అను ప్రదేశమున విపరీతముగా జనులు చేరి సభ చేయుచుండిరి. ముఖ్యులగు ఆంధ్ర నాయకులందరు అచటకు వచ్చిరి. ఆంధ్ర దేశరి, దేశభక్త, దేశోద్ధారక, బులుసు, గొల్లపూడి, ఉన్నవ, నడింపల్లి, రంగా, శ్రీనివాసయ్యంగార్, మొదలగు మహామహులువన్యసించుచుండిరి. అది శ్రీ ఆంధ్రరత్న ప్రథమ వర్ధంతి సభ. కావునే అందరు పెద్దలు అంత జనసమ దాయము ఏకమగుట సంభవించినది. ఆంధ్ర రత్నకు స్మృతిచిహ్నముగా జాతీయ విద్యాపీఠాన్ని స్థాపించవలెనని, దేశభక్తులను తీర్చిదిద్ద జాతీయ విద్యను అందచి వారుంకల ద్వారా బోధించవలెనని, వోడరేవు వద్ద విశ్వకళా పరిషత్తు నెలకొల్పవలెనని ఆయన నివాస కుటీరమును నేషనల్ మ్యూజియంగా రూపొందించి, పదిలపరచవలెనని, ఉద్బోధించిరి. ఇంకను అనేకములైన మహత్కార్యములు సాధించ వలెనన్న ఆలోచనలు కూడా నాటి సభలో గోచరించినది.

కాని కాలగర్భములో పత్పరాజెన్నో జీవ వైచినవి. ఆంధ్రరత్న నిర్యాణానంతరం కొన్ని వర్షంతులు మాత్రమే జరుప బడినవి. ప్రతి వర్షంతికి ఏవో కొత్త సూచనలు వచ్చునునే యుండెను. ఏదియు కార్యరూపము ధరించలేదు. ఈ మధ్యకాలంలో విగ్రహరూపమున ఒక స్మృతి చిహ్నము నెలకొల్ప వలెనన్న అభిలాషతో కొందరు పెద్దలు ప్రయత్నించిరి.

నా విద్యార్థి దశను గడిపి, చేనేత ఉద్యమములో ప్రవేశించిన దాదిగా చీరాల, పేరాలలతో నాకు మిక్కిలి సన్నిహిత్వ మేర్పడినది. ఈ జంట నగరాల పేర్లను లండను పార్లమెంటులో చర్చకు వచ్చు సంతటి స్థాయికి దీర్చిన ఆ మహనీయుని కాంస్య విగ్రహము యిచట ప్రతిష్ఠించవలెనన్న ఊహ నానాటికి నాలో ప్రబలమగుచుండెను.

త్యాగశీలుడు, కర్మవీరుడు అయిన గోపాలకృష్ణయ్యగారి యెడల భక్తి ప్రపత్తులను సమస్తాంధ్రులు ప్రదర్శించుట సమంజసము, విశేషించి, చీరాల, పేరాల పౌరుల ప్రథమ కర్తవ్యము. నిజమునకు ఆంధ్ర రత్నము ఆంధ్ర ప్రాంత నాయకుడు మాత్రమే కాదు. యావద్భారత నాయకులగు వారు కాగలరు యన్నమ అతిశయోక్తి కాజాలదు. విదేశములు చేగి, విద్యార్జన చేసి, లండు. ఎ. పట్టము పుచ్చుకొన్న మేధావి. కోరినచో ఉన్నతోద్యోగములైన పదవుల నన్నింటినో అలంకరింపగల ఆంగ్ల భాషా కోవిదుడు. కాని, మానవ కల్యాణమునకై రామరాజ్య స్థాపన కొరకై జీవితము సంకిత మొనర్చిన మహనీయుడగుటచేతనే ఇంగ్లాండు నుండి వచ్చి ఉద్యోగము కోసము పరితపించక యుపాధ్యాయవృత్తి స్వీకరించి రాజమండ్రి కళాశాలలో చరిత్రోపన్యాసకులుగా పని చేసిరి. చరిత్ర గతిని మలచి స్వతంత్ర భావ ప్రేరకముగ బోధించు అయన ధోరణి నాటి తెల్లదొరల ఆగ్రహమునకు గురియగుటచే ఉద్యోగము వీడవలిసిరి.

ఆంధ్ర రత్నమును గూర్చిన కథలు మిక్కిలి ఆసక్తి దాయకము. ఆకర్షణీయము మగు వర్తనమును ప్రసరించే అయన మేని బంగారువ్రాయి, చంద్ర బింబమును బోలు ఆయన ముఖార విందము, ప్రజల మంత్ర ముగ్ధుల జేయు అయన గంభీరోపన్యాసము, కంఠ గంటవలె ఖంగున మ్రోగు అయన కంఠధ్వని, ఎంతటి ప్రతిభా సంపన్నుడైనను యుట్లే ఆకట్టు కొను అయన వాక్శక్తి, ఎట్టి ప్రజ్ఞా విదుల నైనను నిరుత్తరులుగ జేయు అయన పదుటు స్ఫూర్తి ఇవి, ఆ మహనీయునకు భగవంతుడు ఒసగిన అమూల్యమైన కానుకలు. అంతేకాదు, ప్రాచ్య పాశ్చాత్య సంస్కృతులు అయనలో నూత్న శోభను కలిగించేవి. అర్థ విజ్ఞానము యుగధర్మములో సమన్వయ పరచి వ్యాఖ్యానించు అయన ప్రతిభ నవతనమును సహజము సంతృప్తి నొందించేది.

అణువణువునను హైందవుడై, అన్నింట బ్రాహ్మణుడై, అందరికీ బ్రాహ్మణులగు చేయు అయన వక్రజయంకల్పము భారతీయులలో అపరిమితముగా జర్జరించుకొనియున్న అంతరాన భేదముల విచ్ఛేదన కొక అజరామరమైన వెల్లివిరిసినది.

ఇంతటి మహావిద్వాంసుడు, మేటివక్త, గానకళా కోవిదుడు, కవితాభూషితుడు నగు శ్రీ గోపాలకృష్ణయ్యగారు పజీవులై యున్న కాలములో వారికి ఘనలోపము వాటిల్లిన ప్రతిసందర్భములోను ఆదరించిన ఆంధ్ర ప్రజలతోబాటు శ్రీమంతులగు స్వర్గీయ శ్రీ పూటుకూరి రామయ్యశ్రేష్ఠి, శ్రీ జాగర్లమూడి కుప్పుస్వామి చౌదరి, శ్రీ నడింపల్లి నరసింహారావు పంతులు, శ్రీ శొంటి వెంకట రామమూర్తి పంతులుగారల త్యాగి నిరతిని ఎంతగానో కొనియాడవలసి యున్నది.

కాని అయిన స్మృతిచిహ్నము నెలకొల్ప వలెనన్న ఆర్థిక దార్ఢ్యమెంతో అవసరము. శ్రీమంతుల విరాళాలతో ప్రజల సహకారముతో చేయవలసిన ఈ కార్యము పట్టి మాటలతో అయ్యేదికాదు. ఆనాడు నా కేర్పడిన అనుభూతిని పురస్కరించుకొని చీరాల, పేరాల పరాయ నిరాకరణోద్యమ లక్ష్యమును స్మృతియందుంచుకొని 1948 లో పురకర్తలందరింపబడిన చీరాల మునిసిపాలిటీకి తొలి చైర్మన్‌గా ఎన్నికైన శ్రీ అన్నదాత నాగేంద్రుడుగారి పరిపాలనలో ఆంధ్రరత్న కాంస్యవిగ్రహమును 'బస్ట్' సైజులోనైనా ప్రతిష్ఠించాలన్న ఆలోచన కలిగినది. అందు నిమిత్తము కొంత కృషికూడ జరిగింది. ఆ కృషి తుదుపరి చీరాల మున్సిపల్ చైర్మన్లుగా ఎన్నికైన శ్రీ వడ్డి నాగేశ్వరరావు, హరి ప్రసాదరావుగార్ల పరిపాలనా కాలములో గూడా మరికొంత కొనసాగినది. కానీ పూర్ణరూపము ధరించుటకు పరిస్థితులు కలిసి రాలేదు.

పదేండ్ల ప్రార్థించినను ప్రభుత్వము కొంత కాలమువరకు మిన్నకున్నది. చివరకు 1960 సం.లో గట్టిప్రయత్నము చేయుటకు నిశ్చయించి ఒక కమిటీ ఏర్పడినది. అప్పటి స్థానిక పరిపాలనశాఖ డైరెక్టరు శ్రీ జి. పింఛాద్రిగారితో సంప్రదించితిని. ఇది అవశ్యకర్తవ్యమని వారంగీకరించి, ప్రభుత్వానికి సిఫార్సు చేసిరి. అంతట నేను, శ్రీ దామర్ల రమాకాంతరావు, పులుందాక శ్రీరాములుగారలు కలసి స్మారకసంఘము పక్షమున అప్పటి ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యగారి కీవిషయము నివేదించితిమి. వారు ప్రభుత్వ నిధినుండి రు. 10 వేలు విరాళముగా యిచ్చుటకు సమ్మతించిరి. చీరాల మునిసిపాలిటీ కూడా రు. 10 వేలు విరాళంగా నిచ్చుటకు తీర్మానించినది. దీనికి ప్రభుత్వపు మతి కూడా లభించినది. అందేగాక ఆ స్థానిక శాఖవారు శ్రీ పుందరుముల నరసింగరావుగారు ఆంధ్రరత్న కాంస్య విగ్రహ ప్రతిష్ఠాపనకు గుంటూరుజిల్లాలోని స్థానిక సంస్థలు విరాళమొసంగునట్లు ఉత్తర్వు చేసిరి. ప్రభుత్వము యిచ్చెడిది రు. 10 వేలుకు యిప్పటి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు మంజూరు చేసిరి. ఈ రూపకములో కావలసిన ధనమును ప్రభుత్వము, ప్రజాసంస్థలు, దాతలనుండి సేకరించినవి.

ఈ ఆంధ్రరత్న కాంస్య విగ్రహ నిర్మాణం ప్రయత్నములో పార్లమెంటు సభ్యులు శ్రీ వాల్ల వెంకటేశ్వరరావుగారి సూచనపై మద్రాసులోని ప్రసిద్ధ శిల్పి శ్రీ వి. ఎస్. కృష్ణగారు విగ్రహ నిర్మాణ కార్యాని కుపక్రమించిరి. కీ. శే. శొంటి వెంకటరామమూర్తి పంతులు ఆంధ్రరత్న అనుయాయులలో నొకరుగ శ్రీ జనాబ్ గౌస్‌బేగ్‌సాహెబ్‌గార్ల పర్యవేక్షణలో విగ్రహ నిర్మాణము పూర్తిచేయబడి 1962 లోనే వీరాకు తప్పించబడినది. కాని కూడలిలో విగ్రహమును ప్రతిష్ఠించుటలో కొంత ఆలస్యము జరుగుట అనివార్యమైంది.

ఈ నాటికి ఆంధ్రరత్న కాంస్య విగ్రహము ప్రతిష్ఠించుట, మన ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారి అధ్యక్షతన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె. రామారావుగారి అధ్యక్షతన పాస్తాలో ఆవిష్కరించుట సమంజసము, సంతోషదాయకము.

అయితే ఆంధ్రరత్న మొనరించిన త్యాగమునకు ఈ పుష్పలచివ్వాము చంద్రున కొక మూలుపగు వంటిది. నిజముగా ఆంధ్రరత్నకు లభించిన స్మారకచిహ్నము నెలకొల్పవలెనన్న నారు కలలగన్న జాతీయ విద్యాపీఠమునో అరువది నాలుగు కళలతో నమన్వితమై భాషిల్లు విశ్వకళాపరిషత్తునో స్థాపన చేయవలెను. ఈ కార్యచరణ ప్రభుత్వముపై ప్రజలు చేయ గలిగినది కాదు.

ఈ సందర్భమున ఈ మహత్తర కృషికి సమస్తవిధాల చేయూత నొసంగిన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వమునకు నాటి, నేటి ముఖ్యులకు, స్థానిక సంస్థలకు, విరాళా లొసంగిన దాతలకు, నాకు సర్వవిధాల తోడ్పడిన మా కమిటీ అధ్యక్షునకు, సభ్యులకు ఆంధ్రరత్న కాంస్యరూపము ప్రతిబింబించుగాలగిన విగ్రహమును సమర్థముగా నిర్మించిన శిల్పి శ్రీ ఎస్. కృష్ణగారికి వయోవృద్ధులయ్య విగ్రహ నిర్మాణ పర్యవేక్షణభారాన్ని స్వీకరించిన కీర్తి శేషులు శొంటి వెంకటరామమూర్తి పంతులు గారికి, శ్రీ జనాబ్ గౌస్ బేగ్‌సాహెబ్ గారికి ఈ కృషిలో భాగస్వామ్యము వహించి పని చేసిన నాటి చీరాల మునిసిపల్ కమీషనర్లకు, ముఖ్యంగా ఈ ఆవిష్కరణకు వలయు ఏర్పాట్లలో తోడ్పడిన నేటి కమీషనరు శ్రీ కె. హనుమంతరావుగారికి స్మారకసంఘ కార్యదర్శిగా నా హృదయపూర్వక అభినందన లేయుచున్నాను.

పంజాబీసుబా వ్యవహారం

ఫతేసింగ్ ప్రతినిధులతో హోంమంత్రి నందా చర్చలు

న్యూఢిల్లీ సెప్టెంబర్ 8. సంత్ ఫతేసింగ్ ప్రతినిధులు నేటి ఉదయం ఇక్కడ జరిగిన యాంగమంత్రి శ్రీ నందాను కలుసుకొని పంజాబీసుబా కావాలన్న అకాలీనాయకుల కోర్కెలోని వివిధాంశాలను గురించి చర్చించారు.

శ్రీ నందాను కలుసుకున్న ప్రతినిధి వర్గ సభ్యుడు, అకాలీదళం కార్యదర్శి శ్రీ అర్జున్‌సింగ్ బుధిరాజా పత్రికల వారితో మాట్లాడుతూ పంజాబీసుబా ఏర్పాటుకు ప్రభుత్వం అంగీకారమే అయినా ఆమరణ నిరాహార దీక్షను, ఆత్మ త్యాగానికి సంత్ ఫతేసింగ్ తీసుకున్న నిర్ణయంలో మార్పు వుండదని చెప్పారు.

పాకిస్తాన్ దురాక్రమణవల్ల ఏర్పడినతీవ్ర పరిస్థితిదృష్ట్యా సంత్ నిర్ణయం మార్చుకోరా? అని ప్రశ్నించగా, పంజాబీసుబా సాధించేవరకు ఇది జరగదని అయిన చెప్పారు.

ఈ ప్రతినిధివర్గం అమృత్‌సర్ తిరిగి వెళ్లిన అల్పాన శ్రీ నందాతో తాము జరిపిన చర్చలను పురస్కరించుకొని అకాలీదళ కార్యవర్గం పరిస్థితిని గురించి పరిశీలించగలదని అయిన తెలిపారు.

పంజాబీసుబా వ్యవహారంపై ఫతేసింగ్ ప్రతినిధులు, శ్రీ నందా మధ్య చర్చలు గంటసేపు జరిగినవి.

సంత్ ఫతేసింగ్ ప్రతినిధులుగా తిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ అధ్యక్షుడు శ్రీ చనాన్‌సింగ్, అకాలీదల్ కార్యదర్శి శ్రీ అర్జున్‌సింగ్ బుధిరాజా, శ్రీ హరిచరణ్‌సింగ్ హుదియారా, శ్రీ గురుబచన్‌సింగ్‌తుఫ్రా, శ్రీ ఉత్తమ్‌సింగ్‌దుగల్‌లు ఈ చర్చలలో పాల్గొన్నారు.

పాక్ దుష్ప్రచారం: సిఖ్ఖు ఎం. పి. లచే నిశితంగా ఖండన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8 : పాకిస్తాన్ చేస్తున్న దుష్ట ప్రచారాన్ని నేడు పార్లమెంటులో చాలా మంది సిఖ్ఖు సభ్యులు ఖండించారు. దిగువ ఖాళీ పుట్రులతో పాటు ఒక్కొక్క చిరి మచ్చి దాకా, పాకిస్తాన్ మీద పాలు, నలిసి సిఖ్ఖులంతా దురాక్రమణను తుదిని పోరే ప్రయత్నం చేస్తారని వారు ఉద్ఘాటించారు.

పాకిస్తాన్ దుష్ట ప్రచారం ద్వారా సిఖ్ఖులు, మిగిలి ఖాళీదేశులకు మధ్య లన్నెత్తనీయకు మెలకెత్తిందాలనే కుచంత్రం జరుగుతున్నది. అని వారు నడొక ప్రకటన జారీ చేశారు.

"రాని మేము పార్లమెంటు సభ్యులు గాను, సిఖ్ఖు మత ప్రజల ప్రతినిధులు గాను కూడా యీ దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నాము."

"బహుశా, సిఖ్ఖు మతము సిఖ్ఖుల జాతి పుట్టిన కారణమే మాతృ దేశ ప్రతిష్ఠా గౌరవం కాపాడుటానికని, పాక్ పాలకులు తెలియదేమో.

మా జాతి, చిత్తశుద్ధికి స్థైర్య ధైర్యాలకు, త్యాగ నిరతికి కంకణ బద్ధులాలు. మేము చూపుతేత దాన్ని శృంఖల విమోచనంలో ఘనమైన పేనును మా స్వతంత్ర పోరాటం ద్వారా చేశాము. ఈ నాడూ చెప్తాము. అని ఎం. పిలు యీ ప్రకటనలో వివరించారు.

——○:○——

ఒరిస్సాలోని పన్నెండు పట్టణాలలో బాకౌట్

భువనేశ్వర్, సెప్టెంబర్ 8 : రాష్ట్రంలోని 12 పట్టణాలలో పూర్తి బ్లాకౌట్ అమలు జరపాలని ఒరిస్సా ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

కటక్, భువనేశ్వర్, పరదీప్, హీరాకుడ్, రూర్కెలాలు కూడా వీటిలో కలవు.

ప్రస్తుత పరిస్థితిలో అవసరమైన ముందు జాగ్రత్త చర్యలను గురించి ప్రజలకు అలవాటుచేసే దృష్టిలో ప్రయోగాత్మక పద్ధతిపై ఈ బ్లాకౌట్ ప్రహేళికను అధికార ప్రతినిధి చెప్పారు.

రహదారులు, రైల్వే ఎంతెంత పరిరక్షణకు, రాష్ట్రంలోని లక్ష్య ప్రధాన కేంద్రాల రక్షణకు చర్యలు చేసికొనబడుతున్నట్టు కూడా అయిన చెప్పారు.

ఉత్తరప్రదేశ్‌లో రక్షణ చర్యలు

లక్నో, సెప్టెంబర్ 8 : ఉత్తర ప్రదేశ్ మంత్రి మండలి నేడిక్కడ సమావేశమై భారత్—పాకిస్తాన్‌ల మధ్య సాయుధ సంఘర్షణ వల్ల ఏర్పడిన పరిస్థితిని గురించి చర్చించింది.

జారీయాధి పృథ్వి పండరి సమావేశంలో పాల్గొన్న అనంతరం ఢిల్లీ నుంచి నేడు ఇక్కడకు తిరిగివచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతా కృపలానీ యుద్ధ పరిస్థితిని గురించి, ప్రధాని శ్రీ శాస్త్రితో తాను జరిపిన చర్చల వివరాలను గురించి మంత్రి వర్గానికి తెలియ జరచినట్టు తెలుస్తున్నది.

ఘజియాబాద్‌కు కొద్ది మైళ్ల దూరంలో పాకిస్తాన్ గాలిస్థమ్మటం దళాలు వదలి పెట్టబడినందుకు మంత్రివర్గం తీవ్ర ఆందోళన తెలియ చేసింది, ఈ సందర్భంలో తీసుకొన వలసిన భద్రతా చర్యలను గురించి చర్చించినదని తెలుస్తున్నది.

మైసూరులో పౌరరక్షణ చర్యలు

బెంగుళూరు, సెప్టెంబర్ 8 : మైసూరు మంత్రి మండలి నేడిక్కడ సమావేశమై రాష్ట్రంలో తీసుకొన వలసిన పౌరరక్షణ చర్యలను గురించి చర్చించింది.

మంత్రి మండలి సమావేశానంతరం జాతీయ రక్షణ మండలి రాష్ట్ర శాఖ కూడ సమావేశ మయింది.

ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప ఈ మండలి సమావేశంలో మాట్లాడుతూ, పెట్రోలు లభ్యం, ఇతర నిత్యావసర వస్తువులు పదిలపరచ వలసిన ఆవశ్యకతను గురించి పేర్కొన్నారు. జాతీయ రక్షణ నిధికి ఉదారంగా విరాళాలివ్వవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

కలకత్తా, సెప్టెంబర్ 8 : తూర్పు రంగంలో లుంచుమించు మామూలుగానే విమాన సర్వీసు నిర్వహణ జరుగుతున్నట్లు ఇండియన్ ఏర్‌లైన్స్ కార్పొరేషన్ తెలుపుతున్నది.

** దినఫలం **

మాతన వ్యవహారంకు సెప్టెంబరు 10 శుక్రవారం లభించినదికాదు. రాత్రి 7—54 గంటలవరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిదికాదు. 11 శనివారం—తిథిమంచిది నక్షత్రం మంచిదికాదు. ప్రయాణాలకు సెప్టెంబరు 10 శుక్రవారం తిథిమంచిదికాదు. రాత్రి 7—54 గంటలవరకు నక్షత్రం సామాన్యం (సౌమ్యయోగం మంచిది) తరువాతమంచిదికాదు. (ధ్యాంక్ష యోగం మంచిదికాదు) 11 శనివారం. తిథిమంచిది రాత్రి 9—57 గంటలవరకు నక్షత్రం మంచిదికాదు. (కాలదండయోగం సామాన్యం) తరువాత సామాన్యం (ధూమయోగం మంచిదికాదు) (వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను)

10.9.1965 శుక్రవారం

శకం 1887 భాద్రపద మాసం 19

మేషం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు మరుకున్న పాగుతాయి. ఆర్థిక స్థితి హారాలు సంతృప్తికరంగా ఉంటాయి. ప్రయాణాల్లో ప్రయోజనంకంటే ప్రయాస అధికంగా ఉంటుంది. సాహిత్య కళా రంగాల్లో కృషి చేసే వారికి పంచి సమయం భరణినక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృషభం

మీరు స్వంతంగా చేసే వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయిగాని భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాంఘిక కార్యక్రమాల్లో మీకు ముప్పందు ఉద్యోగిచుగల వ్యక్తులను కల్పుకొంటారు. కృత్తికా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే అనుకూలంగా ఉంటుంది.

మిథునం

వృత్తి వ్యాపారాల్లో మీరు ఇదివరకు ప్రారంభించిన వ్యవహారాలను పూర్తిచేయడానికి ఇప్పుడు అవకాశాలు లభిస్తాయి. వృత్తిలో సాటివారితో యేర్పడిన పోటీ లగ్గుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. ఆర్ద్రా నక్షత్ర జాతకులకు మాత్రం అంత అనుకూలంగా ఉండదు.

కర్కాటకం

ఈ దినం కూడా అనుకూలతను అరికడనికి అవకాశంలేదు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో ఇతరుల బోక్యంవలన నష్టం వస్తుంది. సాంఘిక కార్యక్రమాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. ప్రయాణాలు ఫలించవు. అశ్లేషా నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

సింహం

మీ స్వంతి వ్యవహారాలు సులువుగానే నెరవేరతాయిగాని ఇతరుల నిమిత్తం శ్రమ పొందవలసి వస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో ప్రతి పక్షాల సంచలనం పెరగడంవలన మీ కార్యక్రమాలను మార్చుకోవలసి వస్తుంది. కుటుంబ సంతోషం లభిస్తుంది. మఘా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే అనుకూలంగా ఉంటుంది.

కన్య

వ్యాపారంలో లాభాయం పెరిగినా, దానికి అగినట్లుగా వ్యయం కూడా పెరగడంవలన మీరు అదనంగా సంపాదించినదేమీ ఉండక పోవచ్చును. ఉద్యోగంలో మిత్రులకు ఉపకారం చేయడానికి అవకాశం లభిస్తుంది. పుణ్యకార్యాలు చేస్తారు. హస్తానక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

నెల 15 వ తేదీన లండన్‌లో ప్రారంభంకానున్న కామన్‌వెల్త్ కళోత్సవంలో ప్రదర్శించనున్న వస్త్రములను పత్రికా ప్రతినిధులు, ఫోటోగ్రాఫరులు ఈ నెల 1 వ తేదీన చూచారు. ఎడమనుంచి సర్వమంగళి బీరియా నర్తకీమణులు ఇథోపుయ్యాపు, జలూఫెనిబమొ బసంతీ, కళాప్రదర్శనశాలా నిర్మాత అయిన ఆర్మ్‌స్టీరియా వాన్డు శాస్త్రజ్ఞుడు జాన్ స్పాడక్స్, భారత నర్తకి జ్యోతిష్మతికృష్ణమూర్తి, ప్రదర్శన నిర్వాహకుడు ఫిలిప్‌జోన్స్ (యు. పి. ఐ.)

అన్ని రకాల ఆందోళనలు విరమణ: రక్షణకు శ్రద్ధ

దేశంలోని రాజకీయ పక్షాలన్నింటికి ముఖ్యమంత్రి శ్రీ నందా విజ్ఞప్తి: వర్తకులకు హితవు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6 : సరిహద్దుల పరిస్థితి దృష్ట్యా అన్ని రకాల సమస్యలు విరమించ వలసిందిగా వివిధ రాజకీయ పక్షాలకు దేశ వ్యవహారాల మంత్రి శ్రీ నందా విజ్ఞప్తి చేశారు.

శత్రు వ్యతిరేక చర్యలలోను, విద్రోహ చర్యలపై పాల్గొనేవారు దేశ ప్రజల మద్దతు కలవారని తమ మంత్రిత్వ శాఖకు తెలిసిన యిష్టాగోష్ఠి పంచాదీంపుల సందర్భంగా ప్రసంగిస్తూ శ్రీ నందా సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ నందా పేర్కొన్నారు.

దేశంలో మత కలహాలను అణచి వేయటం చేయడం సకాల చర్యలు తీసుకొనాలి. ఇటువంటి ఎదుర్కొనేటప్పుడు ఎంత మాత్రం దాక్షిణ్యం పనికిరాదు" అని శ్రీ నందా ప్రభుత్వం తీసుకొనే చర్యలను గురించి పార్టీలు సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు.

దేశంలో భద్రతకు చేయవలసిన చర్యలు, గతంలో కిందటి డిఫా రాష్ట్రాల హోం మంత్రులు సభలో చేసిన నిర్ణయాల అనుసరించడానికి అనుకూలమైన ఆదేశాలు ఇదివరకే జారీ చేశామని శ్రీ నందా వివరించారు.

ఆహార సమస్యను గురించి ప్రస్తావిస్తూ అది నిజంగా క్లిష్ట సమస్య అయినప్పటికి దీనికు వున్న పన్నులలోనే సర్దుబాట్లు చేసుకోవాలని, ఇప్పటి పరిస్థితులలో రేషనింగ్ కంట్రోల్స్ మినహా మార్గం లేదని కూడా స్పష్టం చేశారు.

ధరలు పెరగకుండా పుంచడంలో వ్యాపారులు, తదితర వర్గాలు ప్రభుత్వానికి పూర్తి సహకారాన్ని ఇవ్వాలని దొంగనిల్వలను, బ్లాక్ మార్కెట్ చర్యలను ప్రభుత్వం ఎంత మాత్రం సహించదని కూడా శ్రీ నందా పేర్కొన్నారు.

పొరరక్షణ చర్యలను గురించి మంత్రి ప్రస్తావిస్తూ తూర్పు పశ్చిమ సరిహద్దులలోని అన్ని రాష్ట్రాలు వెంటనే విమానాదాడులనుంచి రక్షణకు అవసరమైన ఏర్పాట్లు చేయవలసి ఉంటుందన్నారు. మన భూభాగంలో శత్రు కార్యకలాపాలను గురించి ముందు జాగ్రత్త పడాలి అన్నారు.

ప్రజాభిప్రాయాన్ని , నిధులను సేకరించడానికి, రక్షణ ఏర్పాట్లలో ప్రభుత్వంతో సహకరించడానికి దేశం మొత్తం మీద సర్వపక్ష సంఘాలను ఏర్పాటు చేయాలని ఈ సమావేశంలో కొందరు పార్లమెంటు సభ్యులు సూచించారు. పాకిస్తాన్ ప్రచారాన్ని నిరోధించడానికి కూడా తగిన ఏర్పాట్లు జరగాలని కోరారు.

ఇరుపక్షాల ప్రాంతాలలోని పిల్లలను సురక్షిత ప్రాంతాలకు ముందుగా చేర్చి, వారి విద్యకు, నివాస వసతులకు ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేయాలని కూడా కొందరు సభ్యులు సూచించారు.

రక్షణానికి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6: కేంద్రమంత్రి పంత్ ఆదివారం పార్లమెంట్ భవనంలో కేంద్రప్రజలందరి పేరు ప్రసంగిస్తూ దేశాలు లక్షణ భద్రతకు అందరూ పరిగిగా పాటుపడాలని విజ్ఞప్తి చేశారు. దాక్టర్లు సర్వులు బహుమతిగా సేవ చేయడానికి ఆసక్తి చూపించారు. గాయపడిన సైనికులు మాత్రమే కాక పౌరులకు కూడా అవసరాన్నిబట్టి వైద్య సహాయం అందుబాటులో ఉంచుతున్నారు.

వైద్యుల కీలకపాత్ర

మంత్రి శ్రీ పాటిల్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6: కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ మహ. కె. పాటిల్ నేడు రాష్ట్రాల ఆరోగ్యమంత్రుల సభలో ప్రసంగిస్తూ, పాకిస్తాన్ సాయుధ దురాక్రమణ నేపథ్యంలో వైద్యులు, నర్సులు దేశరక్షణకు తమ పాత్ర నిర్వహించవలసి వుంటుందన్నారు. వైద్య కార్మికులు ఆయా పరిస్థితులకు అనుగుణంగా తమ పాత్రలు నిర్వహించాలని, వైద్య ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని శ్రీ పాటిల్ పేర్కొన్నారు.

శత్రు ఏజంట్ల కార్యకలాపాలు

పోలీస్‌చౌకీలకు తెలియబర్చమని ఒరిస్సా ప్రభుత్వం విజ్ఞప్తి

భువనేశ్వర్, సెప్టెంబరు 8: శత్రువుల ఏజెంట్లు జాతీయ వ్యతిరేక కార్య కలాపాలను గురించి వెంటనే దగ్గరిలో వున్న పోలీసు చౌకీలకు తెలియజేయ వలసిందిగా ఒరిస్సా ప్రభుత్వం పౌరులందరినీ కోరింది.

శత్రువుల ఏజెంట్లు, విద్రోహ, విధ్వంసక, గూఢచారి చర్యం విషయంలో జాగ్రత్తగా వుండాలని, శత్రు విమానాలు, రోడ్లు భారతగీగన తలాన్ని, జనతలాన్ని ఉల్లంఘించటంపట్ల జాగ్రత్త వహించాలని, ప్రభుత్వం హెచ్చరించింది. ఈ సందర్భంలో పంజాబులోని కొన్ని ప్రాంతాలలో పాకిస్తాన్ పారాట్రూపర్లను దింపిన విషయాన్ని ప్రభుత్వం ప్రస్తావించింది.

గ్రామ పట్టణ ప్రాంతాలలో అనుమానాస్పదులైన విదేశీ వ్యక్తులు కనిపించినా, శత్రు విమానాలు ఎగరటం గాని, దిగటం గాని తెలిసినా, మన తీర జలాల్లో అనుమాన కారకంగా శత్రునౌకలు తిరుగాడినా, ఆ విషయం చూచిన వ్యక్తి వెంటనే దగ్గరలో వున్న పోలీస్ పోస్టుకి తెలియజేయాలని ప్రభుత్వం కోరింది.

పదంతులను ప్రచారం చేసి ప్రజల చిత్తస్థైర్యం దెబ్బ గొట్టాలనుకు ప్రయత్నించే వారిపట్ల ప్రజలు జాగ్రత్తగా వ్యవహరించాలని ప్రభుత్వం హెచ్చరించింది. ఇలా పదంతులు ప్రచారం చేసేవారి గురించి సమాచారం కూడా దాన్నుకున్న పోలీస్ చౌకీలకు తెలియ జేయవలసిన ప్రభుత్వం కోరింది.

యుద్ధప్రయత్నాలకు సహాయక చర్యలు

హైదరాబాద్‌లో కాంగ్రెస్ వాదుల చర్చలు

హైదరాబాద్, సెప్టెంబరు 8: యుద్ధ ప్రయత్నాలకు సహాయాన్ని ద్విగుణీకృతం చేయటానికై తీసుకొనదగు చర్యలనుగురించి నిన్న సాయంత్రం యిక్కడ సమావేశమైన కాంగ్రెస్‌వాదులు చర్చించారు.

పి.సి.సి అధ్యక్షులు శ్రీ తిమ్మారెడ్డి ఏర్పాటైన ఈ సమావేశానికి, శాసన మండలి అధ్యక్షులు, శాసన సభ ఉప సభాపతి, మంత్రులు శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, నగర కాంగ్రెస్ సభ్యులు, డిస్ట్రిక్ట్ యూనియన్ నాయకులు, నగర మేయరు, డిప్యూటీ మేయరు మొదలైన వారు హాజరైనారు.

ఈ సమావేశంలో సభ్యులు చేసిన సూచనలతో యివి కూడా పున్నాయి: పౌర రక్షణను పార్టీల స్థాయిలో సంఘాల ఏర్పాటు, రక్త దానాలు, డబ్బు, బట్టలు సేకరించటం, పుర పాలక సంస్థల ఎన్నికలు వాయిదా వేయటం.

చర్చం అధారంగా చర్యం ప్రతిపాదనను రూపొందించి ముఖ్య మంత్రికి పంపగలమని శ్రీ తిమ్మారెడ్డి ప్రకటించారు.

పాక్ దురాక్రమణపై ప్రత్యేక చలన చిత్రాలు

విదేశాలలో ప్రదర్శనానికి తయారీ: రాజ్యసభలో దినేష్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8 : ఇటీవల కాశ్మీర్‌లో పాకిస్తాన్ జరిపిన అతిక్రమణలను చూపించే చలన చిత్రాలు, విదేశాలలో ప్రదర్శనకుగాను తయారు చేయబడుతున్నవని, విదేశవ్యవహారాల శాఖ మంత్రి శ్రీ దినేష్‌సింగ్ నిన్న రాజ్యసభలో చెప్పారు.

ఇందులో కొన్ని భాగాలను ఇప్పటికే ప్రదర్శన నిమిత్తం విదేశాలకు పంపారని కూడా ఆయన వెల్లడించారు.

రక్షణ కృషిలో విద్యార్థుల కర్తవ్యం

శ్రీ పుల్లారెడ్డి ఉద్బోధ

వరంగల్, సెప్టెంబరు 8: విదేశీ దురాక్రమణనుంచి మాతృభూమిని రక్షించు కొనటంలో దేశానికి ఏ హోదాలో నైనా సేవ చేసేందుకు విద్యార్థులు సిద్ధం కావాలని, వ్యవసాయ విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షులు, హూజీ లక్షణ కార్యదర్శి అయిన శ్రీ పుల్లా రెడ్డి మొన్న యిక్కడ అన్నారు.

పాక్ దురాక్రమణ చాలాకాలం కొనసాగగలదని, ఈ సవాలును ఎదుర్కొనటానికి సిద్ధంగా వుండాలనీ, ఆయన ఉద్బోధించారు.

అల్ట్స్, సైన్స్ కళాశాల విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవం జరుపుతూ శ్రీ పుల్లారెడ్డి పై విషయాలు చెప్పారు.

రక్షణ కృషిలో విద్యార్థుల కర్తవ్యం

శ్రీ పుల్లారెడ్డి ఉద్బోధ

వరంగల్, సెప్టెంబరు 8: విదేశీ దురాక్రమణనుంచి మాతృభూమిని రక్షించు కొనటంలో దేశానికి ఏ హోదాలో నైనా సేవ చేసేందుకు విద్యార్థులు సిద్ధం కావాలని, వ్యవసాయ విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షులు, హూజీ లక్షణ కార్యదర్శి అయిన శ్రీ పుల్లా రెడ్డి మొన్న యిక్కడ అన్నారు.

పాక్ దురాక్రమణ చాలాకాలం కొనసాగగలదని, ఈ సవాలును ఎదుర్కొనటానికి సిద్ధంగా వుండాలనీ, ఆయన ఉద్బోధించారు.

అల్ట్స్, సైన్స్ కళాశాల విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవం జరుపుతూ శ్రీ పుల్లారెడ్డి పై విషయాలు చెప్పారు.

భారత్ దళాల శౌర్యసాహసాలు

ప్రేమ్‌నాథ్‌దోగ్రా ప్రశంస

జమ్మూ, సెప్టెంబర్ 7: పాకిస్తాన్ దురాక్రమణనెదుర్కొనటంలో భారత దళాలు ప్రదర్శించిన శౌర్య సాహసాలను సంఘ నాయకులు శ్రీ ప్రేమ్‌నాథ్‌దోగ్రా నిన్న అభినందనలు తెలిపారు.

వ్యవసాయానికి కేంద్ర సహాయం సద్వినియోగం

ఆహారమంత్రి సుబ్రహ్మణ్యం సంతృప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8: వ్యవసాయ రంగానికి కేంద్రప్రభుత్వం సహాయంగా లభించజేసిన నిధులను వినియోగించుకొనటంలో రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల మరింత బాగా వ్యవహరించాయని ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఈ వేళ లోక్ సభలో తెల్పారు.

నిజానికి మరి కొంత ధనం, ముఖ్యంగా చిన్న నీటి వనరులు, భూసార పరిరక్షణవనరాలకు గాను కేటాయించ వలసిందని రాష్ట్రాలు కోరినవని కూడా ఆయన చెప్పారు.

శ్రీ సుబ్రహ్మణ్యం ఒక అనుబంధ ప్రశ్నకు ప్రత్యుత్తరమిస్తూ, వ్యవసాయోత్పత్తి నిమిత్తం కేటాయిస్తున్న నిధులపై 1963—64 నుంచి కట్టుదిట్టమైన అదుపు జరుగుతున్నదని శ్రీ ఎ. ఎన్. విద్యాలంకార్‌కు తెలియ జేశారు. "ఈ నిధులను ఇతర అవసరాలకు మళ్లించుకొనటం జరుగకుండా కూడా మేము చూస్తున్నాం." అని ఆయన వివరించారు.

వ్యవసాయ శాఖ ఉపమంత్రి శ్రీ షాజాఖాన్, శ్రీ విద్యాలంకార్ అడిగిన ప్రశ్నకు ప్రత్యుత్తరంగా ఒక ప్రకటన చేస్తూ, ప్రణాళికల క్రింద వ్యవసాయ రంగంలో పెట్టిన పెట్టుబడుల ప్రభావం ఉత్పత్తిపై కనిపించిందని చెప్పారు.

మొదటి పంచవర్ష ప్రణాళికాంతానికి దేశంలో 6 కోట్ల 68 లక్షల 50 వేల టన్నుల ఆహార దాన్యాలు పండినవని, 1964—65 సంవత్సరంలో ఆ పంట 8 కోట్ల 84 లక్షల టన్నులకు పెరిగిందనీ ఆయన వివరించారు.

—o:o—

బెంగుళూరు, సెప్టెంబరు 7 : పవిత్ర భారత భూభాగంపై అకారణంగా, ఉద్దేశ్య పూర్వకంగా పాకిస్తాన్ జరిపిన దురాక్రమణను ఖండిస్తూ, మైసూరు సెంట్రల్ మస్జిద్‌ల సంఘం నిన్న ఒక తీర్మానం చేసింది.

పాక్ విద్రోహచర్యల నివారణకు కృషి

దేశం మొత్తంమీద ఏర్పాట్లు: పారాట్రూపర్లకోసం గాలింపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8: ఢిల్లీ కేంద్ర పాలిత ప్రాంతమంతటా మిన్నారాత్రి పూర్తిగా బ్లాక్ అవుట్ అమలు జరపబడింది. రాబోవు మూడు రోజుల వరకు కూడా, చీఫ్ కమిషనర్ బ్లాక్‌అవుట్ ఉత్తర్వులు జారీ చేశారు.

బస్సులు, బార్సీలు, రాత్రి కనబడా వాహనాలు సాయంత్రం 7 గంటల తర్వాత నడవడం మానివేశాయి.

7 గంటల తర్వాత రోడ్లు మీద తిరగ వద్దని, కార్లవారికి సరిపో యిచ్చామని, చీఫ్ కమిషనర్ చెప్పారు. ప్రతివారూ తమ నివాసాల్లో ఉండి, కిటికీలు, తలుపులు, వెళ్ళ కాగితంతో కప్పి, దీపాలకు షేడ్సు అమర్చ వలసిందిగా, ప్రజలకు తెలియజేశామన్నారు.

పూరేగింపులు, సమావేశాలూ, ఢిల్లీ విద్యుత్ సరఫరా పవర్ హౌస్‌లపక్క గుమి కూడడం మొదలైన వాటిని నిషేధిస్తూ, ఢిల్లీ బిల్లా మేజిస్ట్రేటు ఉత్తర్వులు జారీ చేశారు.

యమునా నదీ గర్భంలో కొన్ని చోట్ల, ప్రవేశించరాదని కూడా నిషేధపుఉత్తర్వు జారీ చేయబడింది.

బజారులోని ప్రజా జీవితం మామూలు గానే సాగిపోతున్నది. ఆఫీసులకు ఉద్యోగులు అందరూ హాజరైనారు.

పశ్చిమ బెంగాల్‌లో పాక్ పారాట్రూపర్స్

కలకత్తా, సెప్టెంబరు 8: పశ్చిమ బెంగాల్ లోని వివిధ ప్రాంతాలలో రాత్రి 6—7 తేదీలలో పాకిస్తాన్ విమానాల నుంచి కొంత మంది గాలి గుమ్మటం సైనికులను దింపినట్టు అధికార రీత్యా తెలియ వస్తోంది. పశ్చిమ దినాజ్‌పూర్‌లో ఎక్కడ కనిపించినా వెంటనే పారాట్రూపర్లను ఎక్కడికక్కడ ప్రజలను కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

బరహంపూర్, ఇరవై నాలుగు పరగణాల ప్రాంతంలో పాక్ గాలి గుమ్మటం సైనికులు దిగినట్టు తెలుస్తున్నది.

అస్సాం ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వ హెచ్చరిక

షిల్లాంగ్, సెప్టెంబరు 8: దేశంలోని కొన్ని ప్రాంతాలపై పశ్చిమదిశ పాకిస్తాన్ పారాట్రూపర్ల దుష్టియంతో అప్రమత్తంగా ఉండవలసిందిగా, అస్సాం ప్రభుత్వం ప్రజలను కోరింది.

ఈ మేరకు ఒక పత్రికా ప్రకటనను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. "ఆ పారాట్రూపర్లనుగాని, అనుమానించదగిన వ్యక్తులను గాని ఎవరు చూచినా, వెంటనే ఆ సమాచారాన్ని దగ్గిరలో వున్న పోలీసుస్టేషన్‌లోగాని భద్రతా దళాలకు గాని అందజేయాలి." అని కూడా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

పారాట్రూపర్లను గురించి అధికారులు ఎన్ని పర్యవసానం అందింది, వారి పట్ల వేరుకు కారణభూతులైన వారికి తగినంతగా పారితోషికం యివ్వబడుతుందని కూడా ప్రభుత్వం ప్రకటించింది.

ఢిల్లీ సమీపంలో పాక్ పారా ట్రూపర్లు

పోలీసుల గాలింపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8 : పాకిస్తాన్‌కు చెందిన విమానం ఒకటి ఢిల్లీకి 20 మైళ్ల దూరంలో నేటి ఉదయం పాక్ పారాట్రూపర్ దళాలను దింపినట్టు నిన్న సంచలనంతో, ఆ పారాట్రూపర్ సైనికుల కోసం ఉత్తరప్రదేశ్, ఢిల్లీ పోలీసులు తీవ్రంగా గాలింపు జరుపుతున్నారు.

పాకిస్తాన్ విమానం (సి—130) ఢిల్లీ మీదుగా వస్తున్నట్టు దాని ఆనవాళ్లతో గుర్తించారు. అనుమానిత పారాట్రూపర్లను తీసి వదలడం కిటికీలు క్రిందా చెల్లాచెదురుగా పడినట్టు కనిపించాయి. ఢిల్లీ—ఉత్తర ప్రదేశ్ లకు చెందిన పోలీసు పటాలాలు ఆ ప్రాంతానికి వచ్చి కాపలా కాస్తున్నారు.

అనుమానాస్పద పరిస్థితులలో తిరుగుతున్న వ్యక్తులెవరైనా కన్పిస్తే వెంటనే అధికారులకు తెలియజేయవలసినదని, పరిసర ప్రాంతాలలోని గ్రామాల ప్రజలకు, పట్టణ పౌరులకు సూచించారు.

పాక్ ఏజెంట్లకు అరెస్టు

[illegible]

గూఢచార్ల పట్టివేత

[illegible]

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి విజ్ఞప్తి

[illegible]

బొంబాయిలో

బొంబాయి, సెప్టెంబరు 8: [illegible] భారత్‌లో ఉన్నవారుగాను [illegible]

పాటా లోదీపాలపై పరిమితి విధింపు

పాట్నా, సెప్టెంబరు 8: పాట్నా పట్టణంలో, పొరబడ్డిన చర్యగా, బల్బు మేటు స్థానాలు అవసరం ప్రకారం, దీపాల పై పరిమితి విధించబడింది. దీపాలు వెలగనీయకుండా విధింపబడిన ఈ పరిమితి సాయంత్రం 7 గంటలనుండి అమలులోకి వస్తుంది.

లౌడ్‌స్పీకర్ల ద్వారా నగరంలో ఈ విషయం ప్రకటింపబడింది. ఇది బ్లాక్‌అవుట్ కాదని అధికార వర్గాలవారు చెప్పారు.

రాంచీలో బ్లాకౌట్

రాంచి, సెప్టెంబరు 8 : పారిశ్రామిక కేంద్రమైన రాంచీ పట్టణంలోను, పరిసరాలలోను నిన్నటినుంచి పూర్తిగా బ్లాకౌట్ అమలు చేస్తున్నారు. అన్ని స్థాయిలలోను పౌర రక్షణ చర్యలు పటిష్టం చేశారు. పారాటంలో పాల్గొన్న సైనికులపై అధారపడిన కుటుంబాలకు ఉచిత వైద్యసహాయం అందజేయటానికి అధిక ప్రాధాన్యం ఇవ్వగలమని జాతీయ బొగ్గు అభివృద్ధి సంస్థ అధికారులు ప్రకటించారు.

దేశరక్షణకు ప్రతి రక్తబిందువు అర్పించగలమని, ఉత్పత్తి రెట్లింపు చేయడానికి అహర్నిశలూ పాటుపడతామని భారీ ఇంజనీరింగ్ సంస్థ కార్మికులు శపథం చేశారు.

పాటియాలాలో 12 మంది అరెస్టు

నగరంలో కర్ఫ్యూ : బ్లాక్‌అవుట్ అమలు

అంబాలా, సెప్టెంబరు 7 : పాటియాలాలో నేడు అనుమానాస్పద పరిస్థితులలో తిరుగుతున్న 12 మంది వ్యక్తులను పోలీసులు అరెస్టుచేశారు. పాక్ గాలిగుమ్మటం దళాలు విషయమై పోలీసుల దర్యాప్తు కొనసాగుతున్నది.

పాటియాలాలోని కొన్ని ప్రాంతాలలోరాత్రి వేళల కర్ఫ్యూ విధించారు.

పాటియాలా, రాజపురా, సర్హింద్, నాభా, గోవిందఘర్‌లలో పూర్తిగా బ్లాకవుట్ చేశారు.

దెబ్బతిన్న విమానాల సిబ్బంది పప్పగింత

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8 : దెబ్బతిన్న విమానాలనుంచి దూకటంవల్లగాని, మరే విధంగా గాని, భూమిమీదకు వచ్చిన, వైమానిక సిబ్బందిని కనిపెట్టి దగ్గరలో ఉన్న సైనిక స్థావరాలలోగాని, పోలీసుస్టేషనులోగాని, వారిని అప్పగించవలసినదని, దేశవ్యాప్తంగా ప్రజలకు విజ్ఞప్తిచేయటం జరిగింది. రక్షణశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

అలా అప్పగించేప్పుడు సిబ్బందికి అన్ని లాంఛనాలూ జరపకపోయినా లేక తుడిచి పెడుతున్నా అయిన చెప్పవలసిందిగా ఆయన వివరించారు.

సంలకు నూటికి రు. 4/- చొప్పున ప్రతి అర్ధ సంవత్సరమునకు నెలసరి కనీసపు మొత్తములపై వడ్డీ ఇవ్వబడును. రు. 5/-ల డిపాజిటుతో అకౌంటు ప్రారంభించవచ్చును. 14 సంలకు అంతకుమించిన వయస్సుగల మైనర్లు కూడా తమ పేరుతో అకౌంటును ప్రారంభించవచ్చును. వారమునకు రు. 2500/-ల వరకు పైకం తీసుకోనవచ్చును.

ప్రీమియంలు ట్రాన్సఫరు సౌకర్యములుగలవు.



ఈ అకౌంటు నెలసరి రు. 5/-లతో గాని, దాని గుణములలోగాని 12 నెలలనుండి 108 నెలల కాల పరిమితులతో ప్రారంభించవచ్చును. వడ్డీ కాలపరిమితినిబట్టి అర్ధసంవత్సర కాంపౌండు సోలుకు సమారు 5¾% నుండి 7% వరకు వచ్చును.

సేవింగ్స్ బ్యాంక్ మరియు కరెంట్ అకౌంటు కాతాలు గలవారికి నారిపెట్టతో మా బ్రాంచీలపై యివ్వబడిన చెక్కులు ఉచితంగా వసూలు చేయబడును.

ఇతర వివరములకు, మా 100 బ్రాంచీలలో [illegible] ఏ బ్రాంచితోనైనా సంప్రదించండి.

ది ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్
[illegible] 11-526, [illegible]

పుట్టిగావింపబడిన కొత్త సన్‌లైట్ వల్ల ప్రతిమాటూ మీ బట్టలు అతికాంతిగా ఉతుకబడును



ఒక మాటు, వుట్టిగావింపబడిన కొత్త సన్‌లైట్ వాడి చూశారంటే మీరు చూశారేమనగా...అది అతికాంతిగా ఉతుకుతుంది. నిజంగా ఉతుకుతుకునూ మీ బట్టలు అతి కాంతిగా వుంటాయి. కొద్దిగా రుద్దితే చాలు అతి శుభ్రంగా ఉతికే ముద్దల కొలదీ సునాయాసమవుతుంది. మీ బట్టలను అతి కాంతిగా ఉతుకుతుంటే! పుట్టిగావింపబడిన కొత్త సన్‌లైట్‌తో మీ బట్టలన్నిటిని ఉతకండి.

మీరు రోజూ ఉపయోగించే బట్టలను వృద్ధి గావింప బడిన కొత్త సన్‌లైట్‌తో ఉతకండి

రిజిస్టరు నెం. 60-140 TL

భారత్, పాక్ మధ్య పోరుపై వివిధ దేశాల తీవ్రాందోళన

లండన్, సెప్టెంబరు 8:

భారత, పాకిస్తాన్ దేశాల మధ్య ప్రస్తుతం కొనసాగుతున్న భీషణ పోరాటంవల్ల పెక్కు దేశాలు తీవ్ర ఆందోళన తెలిబుచ్చు తున్నాయి. కాల్పుల విరమణకై సమితి ద్వారా జరుగుతున్న ప్రయత్నాలకు ప్రపంచంలో అన్ని దేశాలూ - ఒక్క చైనా ఇండోనేషియాలు తప్ప - బలపరుస్తున్నాయి.

నిన్న సాయంత్రం బ్రిటన్ ప్రధాని శ్రీ విల్సన్ భారత పాకిస్తాన్ రాయబారులతో కలసి చర్చలు జరిపారు. గత 24 గంటలలోనూ రెండవసారిగా జరిగిన మంత్రి వర్గపు అత్యవసర సమావేశానికి శ్రీ విల్సన్ అధ్యక్షత వహించారు.

"ప్రస్తుత క్లిష్ట పరిస్థితిపై బ్రిటన్ కొందుతున్న తీవ్ర ఆందోళనను నేను వ్యక్త పరిచాను. మండలి జరుపుతున్న ప్రయత్నాలకు బలపర్చ వలసిన ఆవశ్యకతను గూర్చి కూడ నేను వాక్కు చెప్పాను" అని భారత, పాకిస్తాన్ రాయబారులతో సంభాషణలు జరిపిన తరువాత శ్రీ విల్సన్ వివరించారు.

ఈ క్లిష్ట పరిస్థితిలో తీవ్రతను నివారించేందుకు సమితి ప్రధాన కార్యదర్శి ఊథాంట్ ఒక్కరే చర్య తీసుకొన వలసినది అని శ్రీ విల్సన్ ప్రకటించారు.

భారత ఉపఖండంలో పోరాటంలో బ్రిటన్ సైనిక తర్వల ద్వారా జోక్యం చేసుకొన బోదని కూడ శ్రీ విల్సన్ భారత రాయబారి శ్రీ మెహతాకు, పాకిస్తాన్ రాయబారి శ్రీ హెల్మీలేకు స్పష్టం చేశారని తెలుస్తున్నది.

కెనడా ప్రయత్నాలు విఫలం

భారత పాకిస్తాన్ దేశాల మధ్య పోరాటంలో కాల్పుల విరమణ సాధించేందుకు కెనడా చేసిన ప్రయత్నం భారత, పాకిస్తాన్ దేశాలు రెండు తిరస్కరించినవని అట్టావాలో కెనడా ప్రధాని శ్రీ పియర్సన్ ప్రకటించారు.

"నేను చేసిన ప్రయత్నాన్ని శ్రీ అయూబ్ శ్రీ శాస్త్రి యిరువురూ పొందించారు. ఇకముది ప్రయత్నం చేయ వలసినది ఐక్య రాజ్యసమితి ఒక్కటే" అని శ్రీ పియర్సన్ అన్నారు.

ఫ్రాన్స్ ఆందోళన

కాశ్మీర్‌పై భారత పాకిస్తాన్ దేశాలు జరుపుతున్న పోరాటం పట్ల ఫ్రాన్స్ తీవ్రంగా ఆందోళన చెందుతున్నట్లు ఫ్రెంచి ప్రభుత్వ ప్రతినిధి తెలియ జేశారు.

ఊథాంట్ రాయబారికి ఫ్రెంచి ప్రభుత్వం పూర్తి మద్దతు నిస్తున్నట్లు నైతికి విదేశాల సమావేశంలో అయన ప్రకటించారు. ఆయుధ సహాయం కోసం పాకిస్తాన్ ఫ్రాన్స్‌ను కోరిందన్న వార్తలను ఆయన ఖండించారు. భారత దేశానికి ఆయుధాలు సరఫరా చేయటం లేదని, కొంది[illegible] ఆయన తెలియ జేశారు.

ఘనా అభ్యర్థన

కాశ్మీర్ వివాదాన్ని అంతం చేసేందుకు భద్రతా మండలి ఆమోదించిన తీర్మానాన్ని మన్నించవలసిందని ఘనా అధ్యక్షుడు శ్రీ ఎన్‌క్రుమా భారత, పాకిస్తాన్ దేశాలను అభ్యర్థించారు.

భారత ప్రధాని శ్రీ శాస్త్రికి, పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌కు శ్రీ ఎన్‌క్రుమా ఒకే మోత్తరు సందేశాలు పంపారు. ఈ పోరాటం అంతం చేయటానికి తమకు సాధ్యమైనదంతా చేయవలసిందని యిరు దేశాల నాయకులను శ్రీ ఎన్‌క్రుమా అభ్యర్థించారు.

శాస్త్రి, అయూబ్‌లకు కెన్యాటా సందేశం

నైరోబి, సెప్టెంబరు 7 : నైరోబీలోని పాకిస్తాన్ హైకమీషనరు శ్రీ కె. ఎన్నీ ఖాన్ ఇక్కడ కీన్యా అధ్యక్షుడు శ్రీ కెన్యాటాను కలుసుకుని ఆయనకు పాక్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ వ్యక్తిగతంగా వ్రాసిన లేఖను అందజేశారు. కాశ్మీరు సమస్యపై మధ్యవర్తిత్వం వహించేందుకు శ్రీ కెన్యాటా సంసిద్ధత వ్యక్తపరిచినందుకు శ్రీ అయూబ్‌ఖాన్ ఆ లేఖలో హర్షం వెలిబుచ్చినట్లు పాక్ హైకమీషనర్ పేర్కొన్నారు.

కైరోలో పాక్ రాయబారి మంతనాలు

కైరో, సెప్టెంబరు 7 : పాకిస్తాన్‌లో జరుగుతున్న 'తీవ్రమైన సంఘటనల'ను తెలియజేయటానికిగాను, కైరోలో పాక్ రాయబారిగా నియమితులైన శ్రీ నజ్జద్ హైదర్, సంయుక్త అరబ్ రిపబ్లిక్ విదేశాంగమంత్రి శ్రీ మహమ్మద్‌రియాద్‌ను నిన్న రెండుసార్లు కలుసుకున్నారు.

కాశ్మీర్ పోరు విరమణకై వెంట ఏర్పడిన పరిస్థితిని వివరిస్తూ, అయూబ్‌ఖాన్ శ్రీ నాసర్‌కు సందేశం పంపిన విషయాన్ని ఆయన ధృవీకరించారు.

భారత్‌కు వ్యతిరేకంగా చైనా పాకిస్తాన్‌ను బలపర్చుతున్నదా అని అడగ్గా ఆయన దాన్ని తిరస్కరించలేదు.

భారత్ దురాక్రమణను ఖండించవలసినదిగా ఆయన ముస్లిం రాజ్యాలకు, ఆఫ్రేషియా దేశాలకు విజ్ఞప్తిచేశారు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhi Nagar Vijayawada 3. Editor S. Sambhu Prasad Phone: Vijayawada 65[illegible] 560

నేపాల్ తీవ్ర ఆందోళన

ఖాట్మాండు, సెప్టెంబరు 7 : భారత, పాకిస్తాన్‌దేశాల మధ్య పోరాటం ఉధృతం కావటంవల్ల నేపాల్ విదేశాంగశాఖ ప్రతినిధి నేడు తీవ్ర ఆందోళనను వ్యక్తం చేసినట్లు నేపాల్ జాతీయ వార్తాసంస్థ తెలియజేసింది.

కాశ్మీర్ వివాదాన్ని ఆ ఉభయ దేశాలు శాంతియుతంగా పరిష్కరించుకోలేక పోయినందుకు నేపాల్ విదేశాంగశాఖ ప్రతినిధి వివాదం వ్యక్తంచేశారనికూడా వార్తాసంస్థ పేర్కొన్నది.

పాకిస్తాన్‌కు బుద్ధిచెప్పటం అవసరమేనని, ఇక్కడ దౌత్యవర్గాలవారు ప్రయోగ అంగీకరిస్తూనే ఉన్నారుకాని, మార్షల్ చెన్‌యీ కరాచీయాత్రకు, శ్రీ భుట్టోతో ఆయన జరిపిన సుదీర్ఘ చర్చలకు వారు అసాధారణమైన ప్రాముఖ్యం ఇస్తున్నట్లు కనిపిస్తోంది.

రాయబారి మంతనాలు

ఖాట్మాండు, సెప్టెంబరు 7 : నేపాల్‌లో భారతరాయబారి శ్రీ శ్రీమన్నారాయణ మొదలియారు హేంద్రను కలుసుకుని కాశ్మీరులో పాక్ దాడివల్ల ఏర్పడిన తాజా పరిస్థితి గురించి వివరించారు.

సాయుధ పాక్ మూకలనుంచి స్వాధీనం చేసుకున్న పాకిస్తాన్ అయుధఫ్యాక్టరీలను ఆయుధ ఫ్యాక్టరీలను ఆయన శ్రీ మహేంద్రకు చూపించారు. పాక్ దుండగులు కివ్వబడుతున్న గెరిల్లా యుద్ధ శిక్షణ వివరాలను తెలియజేశారు.

భారత పాకిస్తాన్ దేశాలు ప్రస్తుత పోరాటాన్ని సాధ్యమైనంత త్వరగా విరమించాలని ఇరాన్ కోరుకుంటున్నట్లు టెహరాన్‌లో అధికార వర్గాలు తెలియ జేస్తున్నారు. ఈ తగాదాలో ఉభయ పక్షాలదీ భారత్, పాకిస్తాన్ దేశాలు రెండూ ఇరాన్‌కు మిత్ర దేశాలని వారు తెలియజేశారు.

భద్రతా మండలి ద్వారాభారత పాకిస్తాన్‌ల మధ్య పోరాటం నివారించేందుకు సమితి చేసే ప్రయత్నాలకు ఇరాన్ సింహళం బలపర్చ గలదని నిన్న ప్రతినిధులు సభతో ప్రధాని శ్రీ సేనా నాయకే ప్రకటించారు.

సమితి ద్వారా సహాయానికి అమెరికా నిరాకరణ

వాషింగ్టన్ సెప్టెంబరు 8:'సెంటో' సరిహద్దులకాదనపోయాం అందేయవలసిన బాధ్యత తమకు లేదని అమెరికా భావిస్తున్నట్టు అధికార వర్గాలవారు చెప్పారు.

అమెరికాకు సెంటోలో పూర్తి సభ్యత్వం లేదని అయితే ప్రధాన సంఘాలలో మాత్రం సభ్యత్వం కలదని వారుచెప్పారు.

కమ్యూనిస్టు దురాక్రమణను ఎదుర్కొనడానికి 'సెంటో' ఉద్దేశింపబడిందని, ప్రస్తుత పరిస్థితిలో అదిలేనట్టు అమెరికా భావిస్తున్నదని వారన్నారు.



అగస్టు 9వ తేదీన పాకిస్తానీ దుండగులు దొంగచాటున గంగాబగ్ గ్రామంలోకి చొచ్చుకొనివచ్చినప్పుడు చరిత్రాత్మకమైన రక్షణ చర్యలు తీసుకున్న పోలీసు అధికార్లు: (ఎడమనుంచి) పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ మహమ్మద్ షరీఫ్, పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ అబ్దుల్ అజీజ్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఖ్వాజా ఘులాంరసూల్ (నాయకుడు), పోలీసు సూపరింటెండెంట్ సైయద్ నసీష

అభినవ ఔరంగజేబు

కలకత్తా, సెప్టెంబర్ 8 : ఔరంగజేబు తన కాలంలో చేసినట్లుగానే, ఆయన అడుగు జాడల్లో, ఆయూబ్ ఖాన్ ప్రభుత్వం కాశ్మీర్‌లోని ముస్లింలపట్ల, ముస్లిం వ్యతిరేక కార్య కలాపాలు జరుపుతున్నదని, భారత జాతీయ కాశ్మీర్ యువజన సంస్థ నిన్న ఒక ప్రకటనలో తన అభిప్రాయం వ్యక్తం చేసింది.

కాశ్మీర్‌లోని ఒక మసీదుపై పాకిస్తాన్ బాంబులు వేయటాన్ని ప్రస్తావిస్తూ, "ఇస్లాం ప్రపంచ చరిత్రలో, ఒక ముస్లిం దేశం మసీదును ధ్వంసం చేసిన సంఘటన ఎక్కడా లేదు. ఆ భ్రష్టు పాకిస్తాన్‌కు [illegible]ంది." అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఆ ప్రకటనలో యింకా ఇలా ఉంది : "భారతదేశంలోని యాభై లక్షల మంది ముస్లింలనూ, పాక్ దురాక్రమణ దాడులను మా ప్రియతమ మాతృభూమి నుండి తరిమివేయటంలో ప్రభుత్వానికి మా ప్రాణాలను సైతం అర్పించగలమని శుభం చేస్తున్నాము."

టెహరాన్‌కు భారత ప్రతినిధుల ప్రయాణం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8: దేశ సరిహద్దులలో ఇటీవల నిర్వహిస్తున్న పరిణామాల దృష్ట్యా టెహరాన్‌లో సెప్టెంబరు ఎనిమిదిన ప్రారంభమవుతున్న నిరక్షరాస్యతా నిర్మూలన ప్రపంచ కాంగ్రెస్‌కు, భారత ప్రతినిధి వర్గాన్ని పంపరాదని ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ ప్రతినిధివర్గం కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా నాయకత్వాన వెళ్లవలసి ఉంది.

ప్రపంచ కాంగ్రెస్‌ను, సమితి విద్యపై వైజ్ఞానిక సంస్థ, ఇరాన్ ప్రభుత్వం సంయుక్తంగా ఏర్పాటు చేశాయి.

ప్రతినిధి వర్గాన్ని పంపలేనందుకు విచారం వ్యక్తపరుస్తూ, ప్రపంచ కాంగ్రెస్‌కు అభినందనలు తెలియజేస్తూ, రాష్ట్రపతి ఒక సందేశం పంపారు.

యుద్ధవ్యాపికి సహాయం

రాజధానిలో సభ

రాజకీయ పక్షాలకు, కార్మిక సంఘాలకు పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ తిమ్మారెడ్డి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబర్ 7 : పాకిస్తాన్ జరిపిన దురాక్రమణను తీవ్రంగా ప్రతిఘటిస్తున్న యీ క్లిష్ట పరిస్థితిలో అన్ని భేదాలను మరచి సమైక్యంగా వ్యవహరించడం ద్వారా దేశ భద్రతకు తోడ్పడాలని ఇక్కడ ఏర్పాటు చేయబడిన వివిధ రాజకీయ నాయకుల, కార్మిక సంఘ నాయకుల సమావేశంలో ప్రసంగిస్తూ, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు కేంద్ర కార్యాలయమైన గాంధి భవన్‌లో జరిగిన యీ సమావేశంలో శ్రీ తిమ్మారెడ్డి ప్రసంగిస్తూ పాకిస్తాన్ విమాన దాడులు జరుపుతున్నది కాబట్టి పౌర రక్షణ చర్యలలో ప్రజలను సన్నద్ధులను చేయటానికి అన్ని రాజకీయ పక్షాలు తమ తమ శక్తిని కేంద్రీకరించాలని అన్నారు. ప్రస్తుత పరిస్థితి దృష్ట్యా పౌరరక్షణ సంఘాలను ఏర్పాటు చేయటం అతి ముఖ్యం. ప్రజలు మందులు, ఆహారం వస్త్రాలు విరివిగా దానం చేయాలి. ప్రతి వారూ రక్తదానం చేయటానికి సిద్ధం కావాలి. మనదేశంలో ముఖ్యంగా రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడే బాధ్యత ప్రజలపైనే అధికంగా ఉన్నది.

సంస్థ ఎన్నికలు, మునిసిపాలిటీల ఎన్నికలు వాయిదా పడటం గూర్చి యీ సమావేశానంతరం పత్రికా విలేఖరులు అడిగిన ప్రశ్నలకు శ్రీ తిమ్మారెడ్డి సమాధానం చెబుతూ పౌరరక్షణ ఏర్పాట్లకు సంబంధించినంతవరకు సంస్థ ఎన్నికలు ఆటంకం కాబోవని, యిక మున్సిపల్ ఎన్నికల విషయం నిర్ణయించ వలసినది ముఖ్యమంత్రి అనీ అన్నారు.

మహబూబ్ నగర్ జిల్లాలో పర్యటించిన ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు కాశ్మీరు ముఖ్యమంత్రి నిధి కొరకు వెయ్యి రూపాయలు విరాళం సమూలు చేశారు. ఆ ధనాన్ని ఆయన కాశ్మీరు ముఖ్యమంత్రికి పంపారు.

నేటి సమావేశంలో పాల్గొన్న వారిలో మంత్రులు శ్రీయుతులు చెన్నారెడ్డి, బలరామిరెడ్డి, ఎం. ఆర్. అప్పారావు, పి. వి. నరసింహారావు, చెంచు రామానాయుడు, హైదరాబాదు మేయరు శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి, కార్మిక సంఘ నాయకులు, యువజన సంఘాల నాయకులు, ప్రదేశ్ కాంగ్రెసు మహిళా విభాగం నాయకురాండ్రు, స్థానిక శాసన సభ్యులు, హైదరాబాద్ కాంగ్రెసు అధ్యక్షులు మొదలయిన వారు ఉన్నారు.

ప్రజాభిప్రాయాన్ని సంఘటితం చేసేందుకు, రక్షణ చర్యలను పటిష్టం చేసేందుకు నేటి సమావేశంలో పాల్గొన్న కార్మిక సంఘ నాయకులు శ్రీయుతులు లుకలాపు లక్ష్మణదాస్, కె. ఎస్. నారాయణ, డి. నారాయణ, కొండాలక్ష్మణ బాపూజీ, కొత్తూరి సీతయ్య గుప్త, ఎర్రం సత్యనారాయణ, జి. వెంకటస్వామి, అనేక సూచనలు చేశారు.

ఢిల్లీ నుండి తిరిగి వచ్చిన ఆర్థిక మంత్రి శ్రీ మర్రి చెన్నారెడ్డి ప్రసంగిస్తూ యీ పోరాటంలో భారత దేశం ఘన విజయం తప్పక సాధించ గలదని అన్నారు. దేశంలో ప్రజలలో స్థైర్యం విశేషంగా ఉన్నదని పరిస్థితిని ఎదుర్కొనేందుకు దేశం అంతా ఏకంగా నిలబడి ఉన్నదని, దురాక్రమణ దారులను తిప్పి కొట్టేందుకు కేంద్రం కృత నిశ్చయంతో ఉన్నదని వివరించారు.

సరిహద్దు ప్రాంతాలలో యువకులకు సైనిక శిక్షణ

—పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిర్ణయం

కలకత్తా, సెప్టెంబరు 8 :

కొన్ని నిర్ణీత సరిహద్దు ప్రాంతాలలో దృఢకాయులైన యువకులకు వెంటనే సైనిక శిక్షణ నివ్వాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిర్ణయించినట్లు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు.

పశ్చిమ బెంగాల్‌కు తూర్పు పాకిస్తాన్‌లో 1349 మైళ్ల పొడవున సరిహద్దు కలదు.

స్వల్ప కాలంపాటు ఉండే శిక్షణ పూర్తి అయిన తర్వాత ఈ వ్యక్తులకు దేశ రక్షణార్థమై ఆయుధాలు సమకూర్చి చేయడం జరుగుతుందని ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

కలకత్తానుంచి రాత్రిపూట విమానాల ప్రయాణం నిషేధం

కలకత్తా, సెప్టెంబర్ 8 : డమ్‌డమ్ విమానాశ్రయంలో రాత్రి పూట విమానాలు నిషేధం విధించినట్టు బయలుదేరటంపై నిషేధం విధించినట్టు పౌర విమానయాన శాఖ ప్రతినిధి ఒకరు నేడు చెప్పారు.

అత్యయిక పరిస్థితి దృష్ట్యా సూర్యాస్తమయం అనంతరం డమ్‌డమ్ విమానాశ్రయానికి విమానాలు రాక పోకలపై రద్దు చేయ [illegible] ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ కూడా నిర్ణయించింది.

హౌరా బిడి డిపోలు తీస్తుండగా ఉద్రిక్తత

హావుంబిడి డిపోలు తీస్తుండగా ఉద్రిక్త వ్యక్తులపై పోలీసులు నేడు లాఠీచార్జీ చేశారు.

కూచ్ బీహార్‌లో బ్లాక్‌అవుట్

కూచ్‌బీహార్, సెప్టెంబర్ 8 : దేశ రక్షణ నిబంధనల కింద కూచ్‌బీహార్‌లోను, మరి నాలుగు సబ్ డివిజనల్ పట్టణాలలోను రాత్రి 9 గంటల నుంచి తెల్లవారే వరకు బ్లాక్‌అవుట్ విధించారు.

ఖర్గపూర్‌లో బ్లాక్‌అవుట్

ఖర్గపూర్, సెప్టెంబర్ 8 : గత మంగళవారం నాడు ఖర్గపూర్‌కు సమీపంలోని కత్రైకుండా విమాన స్థావరంపై పాకిస్తానీ విమానాలు దాడి చేసినా, ఖర్గపూర్ పట్టణంలో ప్రజా జీవనం సామాన్యంగా ఉంది.

పట్టణంలో బ్లాక్‌అవుట్ విధిస్తూ జిల్లా మేజిస్ట్రేటు ఉత్తర్వు చేశారు.

డెహ్రాడూన్‌పై గుర్తుతెలియని విమానం

డెహ్రాడూన్, సెప్టెంబరు 8 : గుర్తు తెలియని విమానం ఒకటి నేటిరాత్రి 8 గంటల వేళ డెహ్రాడూన్ నగరంచుట్టూ విహరించింది. అది వాయువ్య దిశగావచ్చి దక్షిణ దిశవైపు వెళ్లింది.

ఎరుపురంగులో ఉన్న మరొక విమానాన్ని నిన్న ఇక్కడ ప్రజలు చూశారు.

ఇదిలా ఉండగా పశ్చిమ దూన్‌లోయలో పాక్ గాలిస్తున్నటం సైనికుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

కృష్ణపై రెండవ రైలు బ్రిడ్జి

అక్టోబరు 1వ తేదీనుండి రైళ్లు నడిచేందుకు వీలుగా నిర్మాణం పూర్తి

విజయవాడ, సెప్టెంబరు 8: విజయవాడ వద్ద కృష్ణానది మీద యిప్పుడున్న రైల్వే బ్రిడ్జికి ప్రక్కనే నిర్మాణం అవుతున్న రెండవ రైలు బ్రిడ్జి మీద పెద్ద పని అంతా రేపటితో పూర్తి అవుతుంది. అక్టోబరు 1 వ తేదీనుండి రైళ్లు నడుస్తాయి. ఈ సమయం పత్రికా ప్రతినిధులను వీరుతెల్లి రైల్వే ఇంజనీయరింగ్ శాఖ అధికారులు పని పూర్తి కావటం చూపించారు. చిన్నచిన్న పనులు అంటే చివరలో చేసే సర్దుబాటు పనులు కూడా పెంటనే పూర్తి చేసి 25 వ తేదీ ప్రాంతంలో పరీక్ష చేయటానికి అధికారుల రైళ్లు నడుస్తాయి. 30వ తారీకు ప్రాంతంలో దక్షిణ రైల్వే ఇన్‌స్పెక్టరు వచ్చి స్వయంగా ఈ బ్రిడ్జిని అన్నివిధాలా ఉన్నట్టు రైళ్లు నడుపవచ్చు అని సిఫార్సుచేయవలసి ఉంది.

రైల్వే ఇంజనీయర్లు శ్రీయుతులు జె. హారిస్ (ఉపముఖ్య ఇంజనీరు) జంధ్యాల జ్ఞానానంద భగవాన్ (ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు), ఇస్మాయిల్ ఖాన్ (అసిస్టెంటు ఇంజనీరు) ఈ నిర్మాణాన్ని తయారి చేస్తున్నారు.

రాజమండ్రి జైలులో దోషుల నిరశన వ్రతం

హైదరాబాద్, సెప్టెంబర్ 8: రాజమండ్రి జైలులో ఉన్న 726 మంది దోషులు, తమలో ఒకరిని జైలుసిబ్బంది కొట్టిన విషయంపై విచారణ జరపవలసిందిగా కోరుతూ, మొన్నటినుంచి నిరశనవ్రతం సాగిస్తున్నారని నిన్న యిక్కడికి అందిన పోలీసుల వార్తలు తెలుపుతున్నాయి.

యావజ్జీవకారాగార శిక్ష అనుభవిస్తున్న ఒక వ్యక్తి, ఒక జైలు వార్డర్‌ను కొట్టాడనీ జైలు సిబ్బంది ఆ సైన అతడ్ని 'లాంగదిశ' రనీ పోలీసుల వార్తలు తెలుపుతున్నాయి ఆ నిందితుడ్ని ఆసుపత్రిలో చేర్చారు.

** ఆకాశవాణి **

[తెలుగులో వార్తలు : ఉ॥ 7: మ॥ 1.50: సా॥ 7. ఆంగ్లంలో వార్తలు: ఉ॥8; మ॥ 1.30 సా॥ 6: రా॥ 9]

శనివారం; సెప్టెంబరు 11

హైదరాబాద్ - ఎ

405.4 మీ

ఉ : 6.30 సుప్రభాతం 6.45 భక్తి రంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 సంగీత శిక్షణ 7.30 టి. వి. సుబ్రహ్మణ్యశాస్త్రి 7.45 సుగం సంగీత్ 8.30 విజయవాడ వెళి.

మ : 12.30 పరివర్తన(నాటిక) 1.00 తరుణభారతి 1.30 చిత్రపటాలే 2.00 సుగం సంగీత్ 3.30 బాలానందం.

సా : 5.30 స్థానిక ప్రకటనలు 6.00 పద్యపఠనం 6.25 ప్రస్తుతాంశం 6.30 వ్యవసాయక విషయాలు 7.15 విశేషాలు 7.30 విజ్ఞానశాస్త్ర పరిశోధనా సమీక్ష 7.45 నాటిక 8.00 బాపూజీ కవితా 8.10 సుగం సంగీత్ 8.45 నేటివు 10.00 అ. భా. సంగీత కార్యక్రమము 11.05 ప్రసారసమాప్తి.

హైదరాబాద్ - బి

కడప : 265.5 మీ

విశాఖపట్నం : 322.6 మీ

సా : 6.00 నుండి రా : 9.30 వరకు

89 42 మీ

ఉ : 6 30 ఎ వరె 8. 00 ఎ వరె 11.45 టి. వి. సుబ్రహ్మణ్యశాస్త్రి.

మ : 12.30 ఎ వరె 2.01 టి. వి. సుబ్రహ్మణ్యశాస్త్రి 2.10 లలిత సంగీతం 2.30 వాద్యసంగీతం 3.30 ఎ వరె

సా : 5.30 ఎ వరె 7.15 ఎ వరె 8.00 వి. సరస్వతి: వీణ 9.15 జానపద గేయాలు 11.05 ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ

ఉ : 6.30 శుభోదయం 6.45 భక్తి రంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 సంగీతశిక్షణ 7.30 సాలవల్లె 8.30 పద్య కావ్య.

మ : 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 తరుణభారతి 1.30 వార్తలు—వ్యాఖ్యలు.

సా : 5.30 స్థానిక ప్రకటనలు 5.35 లలిత సంగీతం 6.00 పద్య పఠనము 6.25 ప్రస్తుతాంశం 6.30 వ్యవసాయిక విషయాలు 7.15 విశేషాలు 7.30 విజ్ఞానశాస్త్ర సమీక్ష 7.45 పిల్లలకు 8.00 కళ్లకత 8.45 వాద్యబృందం 9.30 ఎమ్. బాలమురళీకృష్ణ 10.00 సంగీత కార్యక్రమము 11.0[illegible] ప్రసారసమాప్తి.

మద్రాస్ ఎ

416.7 మీ

ఉ : 6.30 సుంగళగానం 6.40 స్పారుల్‌కల్ 6.55 తిరుల్‌వాక్కు వాద్య సంగీతం 7.15 త. వా 7.10 [illegible] ముగుం 8.00 సుధులగీతం.

మ : 1.00 కమలా భాష్యం [illegible] వాద్యగోష్ఠి 1.50 గీతమంజరి [illegible] త. వా 2.10 వి. పార్థసారథి 2.40 [illegible] వర్మ : నేటివు 3.10 పిల్లలకు.

సా : 5.30 ఎ. జె. వర్మ : నేటివు 6 [illegible] ప్రాంతీయ సెయిదిగల్ 6.30 సంగీత [illegible] జరి 6.40 పాడుసోక్కు 7.00 చిత్ర [illegible] 7.15 త. వా 7.30 వ్యవసాయదా[illegible] 8.00 కుమారవుపాట 8.15 [illegible] యుగళం 9.00 చిత్రగానం 9.00 [illegible] మ్మరం 10.00 సంగీత కార్య[illegible] 11.00 ప్రసారసమాప్తి.

మద్రాస్ బి

ఉ : 6.30 ఎ వరె 6.45 ఎవరె సంగీతమంజరి 7.3ర్ ఎ వరె.

మ : 1.00 ఎ వరె 2.00 మధు[illegible]

సా : 5.30 పాశ్చాత్య సంగీతం [illegible] ఎ వరె 6.20 వాణ్యవార్తలు 6.3[illegible] పార్థసారథి 7.15 చిత్రగానం 7.3[illegible] మాతిక 8.15 మెల్లిసై 9.30 [illegible] సంగీతం 11.05 ప్రసారసమాప్తి.

3వ వారం

"సిగ్గేస్తోందా-సిగ్గేస్తోందా
మొగలాంటి బిడ్డని
బుగ్గమీద చిటికేస్తే
సిగ్గేస్తోందా"

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్

మనుషులు మమతలు

నిర్మాత టి.వి.సుబ్బారావు దర్శకుడు కె.ప్రత్యగాత్మ

నవయుగ జోడులు



వెండితెర నవల అచ్చులో పుస్తకం. వెల : రూ. 1-00. ప్రతులకు : విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ 4